జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :03 సంచిక :321 పేజీలు 8 వెల : 5 మంగళవారం 29 జూలై 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్నే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY

వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

## రైతులను మోసం చేసిన కాంగ్రెస్‌కు
# గుణపాఠం తప్పదు



**వరంగల్ :**రైతులకు ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వారి చేతిలో గుణపాఠం తప్పదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆదివారం ఓరుగల్లు పర్యటనకు వచ్చిన ఆమె హనుమకొండలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'రాహుల్‌గాంధీని వరంగల్‌కు తీసుకొచ్చి రైతు డిక్లరేషన్ చేయించిన కాంగ్రెస్ నేతలు అందులో ఏ ఒక్క హామీనీ అమలు చేయలేదు. రైతు రుణమాఫీ 50% మందికి కాలేదు. తెలంగాణ సాధనకు ముందు 789 మంది రైతులు ఆత్మహత్య చేసుకోగా.. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసి 400 మంది కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున అందజేసింది. మిగతా 389 మంది కుటుంబాలకు నాలుగేళ్ల పాటు తెలంగాణ జాగృతి తరఫున నెలకు రూ.4,500 చొప్పున పింఛను అందించాం. మామునూర్ విమానాశ్రయానికి రాణీ రుద్రమదేవి పేరు పెట్టాలి. తెలంగాణ ఉద్యమ సమయంలో ఏనాడూ జై తెలంగాణ

అనని రేవంత్‌రెడ్డి నేడు రాష్ట్రానికి సీఎం కావడం ప్రజల దురదృష్టం. ఆగస్టున 6న ఆచార్య జయశంకర్ జయంతి ఉత్సవాలను వరంగల్‌లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తాం' అని కవిత వెల్లడించారు.



# 'సిందూర్'పై సమరం!

### నేటి నుంచి పార్లమెంటులో చర్చ
### విప్ జారీ చేసిన కాంగ్రెస్

దిల్లీ: 'ఆపరేషన్ సిందూర్'పై పార్లమెంటులో వాడీవేడీ చర్చకు రంగం సిద్ధమైంది. సోమవారం లోక్‌సభలో ప్రశ్నలు సంధించేందుకు విపక్షం, దీటైన బదులిచ్చేందుకు అధికార కూటమి సయామత్తమయ్యాయి. పహల్గాంలో పర్యాటకుల ప్రాణాలు బలిగొన్న ముష్కరుల అంతు చూడటానికి మన సైన్యం 'ఆపరేషన్ సిందూర్' నిర్వహించిన విషయం తెలిసిందే. ఉగ్రవాద స్థావరాలు నాశనంచేసి దూకుడుమీద వెళ్తున్న సైన్యం హఠాత్తుగా ఆ ఆపరేషన్‌ను నిలిపివేయడాన్ని విపక్షాలు ఆక్షేపిస్తున్నాయి. వాణిజ్య సంబంధాలను అస్త్రంగా ప్రయోగించి భారత్–పాక్ పోరును తానే విరమింపజేశానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 26సార్లు చెప్పడాన్ని కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్షం పార్లమెంటులో ప్రధానంగా ప్రస్తావించనుంది. ఉభయ సభల్లో ఒక్కోదానిలో చర్చకు 16 గంటలు చొప్పున సమయాన్ని కేటాయించారు. ముందుగా లోక్‌సభలో చర్చ మొదలవుతుంది. రాజ్యసభలో మంగళవారం నుంచి చర్చిస్తారు. సోమ, మంగళ, బుధవారాల్లో తమ సభ్యులంతా లోక్‌సభకు తప్పకుండా హాజరుకావాలంటూ కాంగ్రెస్ విప్ జారీచేసింది.

**అమెరికా జోక్యంపై నిలదీత**

ఆపరేషన్‌ను విజయవంతంగా కొనసాగించి, పాక్‌ను కాళ్లబేరానికి రప్పించి, ప్రపంచ దేశాల్లో మన దాయాది తీరును పూర్తిగా ఎండగట్టి మద్దతు సమీకరించగలిగామని సభాముఖంగా చెప్పేందుకు అధికార పక్షం సిద్ధంగా ఉంది. అమెరికా జోక్యం నిజమా, కాదా? ఒకవేళ నిజమే అయితే అది మన సార్వభౌమాధికారంలో కలగజేసుకోవడం కిందికి రాదా? మన యుద్ధవిమానాలు కూడా కూలినట్లు వచ్చిన వార్తల్లో నిజమెంత? దాడికి పాల్పడిన అసలైన ముష్కరులను ఇంతవరకు ఎందుకు పట్టుకోలేక పోయా రు?..

## యూరియా విషయంలో
# ఆందోళన వద్దు



**రైతులకు సరిపడా యూరియా అందించే బాధ్యత ప్రభుత్వానిదే**

**కొత్తగూడెం:** రైతులకు సరిపడా యూరియా అందించే బాధ్యత ప్రభుత్వానిదేనని, ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్‌లో ఆదివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరా సౌరవికాసం పథకం ద్వారా గిరిజన రైతులకు సోలార్ పంపులు, డ్రిప్‌లు, స్ప్రింక్లర్లు ఉచితంగా అందిస్తామని... మూడేళ్లలో ఇందుకోసం రూ.12,600 కోట్లు వెచ్చిస్తామని తెలిపారు. ప్రతి జిల్లాలో మహిళా సంఘాల ద్వారా చేపల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. వర్షాకాలంలో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు వైద్యశిబిరాలు నిర్వహించాలన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ యూరియా కొరత ఉన్నట్టు జరిగే తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మొద్దన్నారు. ఆగస్టు రెండో వారంలో చేపపిల్లల పంపిణీ చేపడతామని, చెరువు గట్లపై వాటిలో పెంచే చేపపిల్లల వివరాలను ఉంచుతామని పేర్కొన్నారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ జిల్లా రైతులకు సరిపడినంత యూరియా అందుబాటులో ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రెవెన్యూశాఖలో అవకతవకలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆగస్టులో శ్రావణ మాసం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.



# నీళ్లు చంద్రబాబుకు.. నిధులు రాహుల్‌కు

**వరంగల్:**తెలంగాణలో పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో రాష్ట్ర ప్రజలకు నీళ్లు, నిధులు, నియామకాలు కల్పిస్తే.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నీళ్లు నారా చంద్రబాబునాయుడికి, నిధులు రాహుల్‌గాంధీకి, నియామకాలు చంద్రబాబు తొత్తులకు ఇస్తున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో అవినీతి, అక్రమాలు పెరిగి ప్రజాధనం లూటీ అవుతోందని ఆరోపించారు. కేటీఆర్ ఆదివారం హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో పర్యటించారు. గిఫ్ట్ ఏ స్మైల్ కింద పరకాలలో 'పోచంపల్లి ఫౌండేషన్'ఆధ్వర్యంలో మహిళలకు కేసీఆర్ కిట్లు, కుట్టు మెషీన్లు పంపిణీ చేశారు. అనంతరం పరకాల, మొగుళ్లపల్లి, భూపాలపల్లిలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సదస్సులో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి సొంత జిల్లా నాగర్‌కర్నూల్‌లో 111 మంది గురుకుల విద్యార్థులకు ఫుడ్‌పాయిజన్ అయినట్టు తెలిసిందని

మిగతా 2లో

# హైకోర్టు సుమోటోగా విచారణ చేపట్టాలి



కందనూలు: రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో ఆహారం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురవుతుం డటం.. ఆరోగ్య పరిస్థితి విషమించి కొందరు మృతిచెందిన నేపథ్యంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సుమోటోగా కేసును స్వీకరించి విచారణ చేపట్టాలని మాజీ మంత్రి టి.హరీశ్‌రావు కోరారు. నాగర్‌కర్నూల్ పురపాలకసంఘ పరిధిలోని ఉయ్యాలవాడ మహాత్మా జ్యోతిబాఫులే బాలికల గురుకుల పాఠశాలలో శనివారం రాత్రి ఆహారం వికటించి అస్వస్థతకు గురైన విద్యార్థినులను

ఆదివారం హరీశ్‌రావు పరామర్శించారు. అనంతరం పాఠశాల ఆవరణలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. "రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత 20 నెలల్లో ఆహారం వికటించి వంద మంది విద్యార్థినులు మృతిచెందినా ఆయన గుండె కరగదా.. గురుకుల పాఠశాలల్లో అనారోగ్యానికి గురవుతున్న పిల్లలను చూడటానికి ఆయన ఎందుకు రావడం లేదు" అని ప్రశ్నించారు.

# బీసీ డిక్లరేషన్‌పై
## సంఘాలు ఆత్మవిమర్శ చేసుకోవాలి

### ఇది ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషన్
### కేంద్ర మంత్రి బండి సంజయ్




**కరీంనగర్:**కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ సర్కారు ముస్లిం డిక్లరేషన్ తెచ్చిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు. ఆదివారం కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. "బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేస్తామంటూ.. అందులో ముస్లింలకు 10% ఇవ్వాలని చూస్తున్నారు. కొన్ని బీసీ సంఘాలు ఏ ప్రభుత్వం ఉంటే దానికి కొమ్ముకాస్తున్నాయి. ఇది బీసీ డిక్లరేషనేనా? అని ఆత్మవిమర్శ చేసుకోవాలి. ప్రధాని మోదీ పక్కా బీసీ. 40 ఏళ్ల క్రితం ఆయన కులాన్ని బీసీగా గుర్తించింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా? రాహుల్‌గాంధీ కన్వర్టెడ్ క్రిస్టియనా? ముస్లిమా? అనేది ఆ పార్టీ నేతలే చెప్పాలి.

సీఎం రమేశ్ వ్యాఖ్యలు వాస్తవమే..

కవితపై కేసులు ఎత్తివేస్తే భారాసను భాజపాలో విలీనం చేస్తామంటూ ఎంపీ సీఎం రమేశ్ ఎదుట మాజీ మంత్రి కేటీఆర్ చేసిన ప్రతిపాదన నిజమే. కేటీఆర్ దీనిపై సీఎం రమేశ్‌తో చర్చకు రావాలి. కరీంనగర్, హైదరాబాద్‌లో ఎక్కడైనా సరే నేనే ఇందుకు వేదిక ఏర్పాటు చేస్తా. కుటుంబ, అవినీతి పార్టీ అయిన భారాసతో జతకట్టే ప్రసక్తి లేదని ఎన్నోసార్లు చెప్పాం. కేంద్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యమిస్తోంది.

# చోళుల పాలన ప్రేరణతోనే వికసిత్ భారత్



### బ్రిటన్ కన్నా ముందుగా వీరి కాలంలోనే ఎన్నికలు
### ఆడి తిరువాదిరై ముగింపు ఉత్సవాల్లో ప్రధాని మోదీ

**చెన్నై:** చోళుల పాలన ప్రేరణతోనే వికసిత్ భారత్ కార్యక్రమం నడుస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. నాటి రాజేంద్రచోళుడు–1 'గంగైకొండ చోళపురం' రాజధానిని నిర్మించి 1,000 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా తమిళనాడు అరియలూరు జిల్లాలోని అదే ప్రాంతంలో ఆదివారం నిర్వహించిన ఆడి తిరువాదిరై ఉత్సవాల ముగింపు వేడుకలో ప్రధాని ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చోళుల జ్ఞాపకార్థం నాణేన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా మోదీ ప్రసంగిస్తూ.. 'శివుని భక్తితో నిండిన చోళరాజుల సామ్రాజ్యం అమరత్వం పొందింది. రాజరాజచోళుడు, రాజేంద్రచోళుడు–1 భారతదేశ గుర్తింపునకు, గౌరవానికి పర్యాయ పదాలు. ప్రజాస్వామ్య ఎన్నికలంటే 'బ్రిటన్ మాగ్నా కార్టా' గురించి చెబుతారు. కానీ వారికన్నా ముందుగా చోళ సామ్రాజ్యంలో ఎన్నికలు జరిగాయి. విజయం దక్కిన తర్వాత ఏ రాజులైనా బంగారు, వెండి ఇతర సంపద తెస్తారు. రాజేంద్రచోళుడు మాత్రం ఉత్తర భారతం నుంచి గంగా జలాన్ని తెచ్చారు. ఆ జలాల్ని ఇక్కడి 'చోళగంగై' చెరువులో కలిపారు. వారి స్ఫూర్తితో నేను కూడా గంగాజలాన్ని కాశీ నుంచి తెచ్చి, ఇక్కడ అభిషేకం చేయించా.

# 80 శాతం రాయితీపై రైతులకు డ్రోన్లు

శ్రీకాకుళం: ఆరుగాలం శ్రమించే రైతులకు వ్యవసాయాన్ని సులభతరం చేయాలని దేశంలోనే తొలిసారిగా కూటమి ప్రభుత్వం 80 శాతం రాయితీపై రైతులకు డ్రోన్లు అందిస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో సోమవారం వ్యవసాయానికి ఉపయోగించే డ్రోన్ ను ప్రారంభించి, డ్రోన్ పనితీరును పరిశీలించి, నందిగాం మండలం నరేంద్రపురం రైతులకు డ్రోన్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ సాగుకు సాంకేతికతను జోడిస్తే కూలీ ఖర్చులు, సమయం ఆదా అవుతుందని అన్నారు. ఒక ఎకరంలో పురుగుమందు పిచికారీ చేయడానికి డ్రోన్ కు ఏడు నిమిషాలు సమయం తీసుకుంటు-ందని చెప్పారు. అదే రైతు భుజాన వేసుకుని స్ప్రే చేయాలంటే రెండు గంటల సమయం తీసుకుంటు-ందని అన్నారు. ప్రతి ఒక్క రైతు కాలానుగుణంగా సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు. డ్రోన్ వాడకంతో సాగు ఖర్చు తగ్గి పనులు వేగవంతం అవుతాయని తెలిపారు. పంటల పెరుగుదల , తెగుళ్ల నియంత్రణను పర్యవేక్షించడంతోపాటు- దిగుబడి పెంచడానికి డ్రోన్ లు సహాయపడతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నమో డ్రోన్ దీదీ పథకాన్ని అమలు చేస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా బ్రౌచర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు త్రినాథ స్వామి, జగన్మోహనరావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# పెట్టుబడులు రాకుండా అడ్డుకునే కుట్రలు

అమరావతి: ఏపీకి పెట్టుబడులు రాకుండా జగన్ అండ్ కో అడ్డుకుంటోందని.. పిల్ల సైకోల విష ప్రచారం శ్రుతి మించుతోందని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మండిపడ్డారు. ప్రముఖ కంపెనీలు గూగుల్, టీ-సీఎస్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ సంస్థలు వస్తే.. వాటిపైనా దుష్ప్రచారం చేయడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. రాష్ట్ర భవిష్యత్తును ఐదేళ్లు నాశనం చేసిన జగన్.. నేడూ అదే ధోరణిని అవలంబిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లిక్కర్ స్కామ్, సిలికాన్ స్కామ్, శాండ్ స్కామ్, ల్యాండ్ స్కాములు బయట పడటంతో వైకాపా నేతలు రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి అమర్‌నాథ్ రెడ్డి దిగజారుడు రాజకీయాలు చేస్తూ పూర్తిగా అవాస్తవాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. వైకాపా నేతలు తమ కుంభకోణాల బాగోతాన్ని కప్పిపుచ్చుకోవడం కోసం ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని దుయ్యబట్టారు. ఈసందర్భంగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి పల్లా శ్రీనివాసరావు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పిల్ల వైసీపీ సైకోల విష ప్రచారం స్మృతి మించుతోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీకి వచ్చే పెట్టుబడులను అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. సోమవారం అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో పల్లా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడారు. దెయ్యాల్లా మంచిని జీర్ణించుకోలేక గోల చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ప్రజలు బుద్ధి చెప్పినా వారి తీరు మారడం లేదని దుయ్యబట్టారు. నీచ రాకీయాలు, అబద్ధాలతో వైషమ్యాలు సృష్టించేందుకు యత్నిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి రాక్షస మూకల, సైకో దెయ్యాల కోరలు పీకి పాతాళానికి తొక్కాలని హెచ్చరించారు. అప్పుడే ప్రజలకు మనశ్శాంతి.. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి వికసిస్తుందని ఉద్ఘాటించారు. ఏపీలో జరుగుతున్న మంచిని చూసి జీర్ణించుకోలేక గోల చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రానికి పెట్టు-బడులు, పరిశ్రమలు రాబట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టువదలని విక్రమార్కుడిలా పనిచేస్తున్నారని నొక్కిచెప్పారు. సీఎం చంద్రబాబు విజన్ 2047 లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారని తెలిపారు పల్లా శ్రీనివాసరావు. గత ఐదేళ్లు గుడ్డులా పొదుగులో దాక్కున నేతలు అసలు అభివృద్ధి అంటే ఏంటో తెలియని నేతలు కూడా నేడు రాష్ట్ర అభివృద్ధిపై చీకటి రాజకీయం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాకుండా... ఇవాళ ఉత్తరాంధ్ర అభివృద్ధికి అడ్డుపడుతున్నారని, పిచ్చి పిచ్చి వాగుడు వాగుతున్నారని ధ్వజమెత్తారు. నాటి వైసీపీ పాలనలో 'ఇప్పుడే పెట్ట గుడ్డుపెట్టింది, పొదగడానికి సమయం పడుతుంది' అంటూ ఒక కోడిగుడ్డు నేత కామెంట్ చేసింది ప్రజలందరికీ తెలుసునని విమర్శించారు. అధికారం ఉన్నప్పుడు ప్రజలకు మంచి చేయడం మరిచి.. నేడు పగిలిన గుడ్డు నుంచి వచ్చిన కోడి పిల్లలా మతిలేకుండా నోరు తెరుస్తున్నారని పల్లా శ్రీనివాసరావు విమర్శించారు.

# విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టు కోసం టెండర్లు

అమరావతి: విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టు కోసం ఏపీ మెట్రోరైలు కార్పొరేషన్ టెండర్లు పిలిచింది. ఈపీసీ విధానంలో ఈ -టె-ండర్లను ఆహ్వానించింది. ఫేజ్-1లో 38.4 కి.మీ మేర రెండు కారిడార్లలో విజయవాడ మెట్రో నిర్మాణం చేపట్టనున్నారు. కారిడార్-1లో నెహ్రూ బస్టాండ్ నుంచి గన్నవరం బస్టాండ్ వరకు.. కారిడార్-2లో బస్‌స్టేషన్ నుంచి పెనమలూరు వరకు మెట్రో నిర్మాణం జరగనుంది. కారిడార్-1లో 4.7 కి.మీ మేర డబుల్ డెక్కర్ ÷-లఫైఓవర్ నిర్మాణం చేపట్టనున్నారు. 32 చోట్ల మెట్రో స్టేషన్లు, ఒక చోట అండర్ గ్రౌండ్ మెట్రో స్టేషన్ రానుంది. ఇప్పటికే విశాఖ మెట్రో రైలు టెండర్లను పిలిచిన విషయం తెలిసిందే.

# ప్రేమవ్యవహారంలో విషాదం అక్కను చంపిన తమ్ముడు

రంగారెడి::పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టి మందలించిన యువకుడు ఆ అమ్మాయికి తిరిగి ఫోన్ చేయడమే పాపమైంది. నలుగురిలో మన పరువు తీసినవాడు ఫోన్ ఎందుకు చేశాడని ఆగ్రహించిన తమ్ముడు అక్కను హత్య చేసిన ఘటన రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం పెంజర్లలో కలకలం రేపింది. పోలీసుల కథనం ప్రకారం... గ్రామానికి చెందిన దేశాల రాఘవేందర్ మేస్త్రీ పనులు చేస్తూ కుటు-ంబాన్ని పోషిస్తున్నాడు. ఈ నేపథ్యంలోనే రాఘవేందర్ కుమార్తె రుచిత (21) అదే గ్రామానికి చెందిన ఈర్లపల్లి దినేష్ ప్రేమించింది.ఈ విషయమై పంచాయతీ పెట్టి ఇకపై అమ్మాయితో మాట్లాడవద్దని ఒప్పందం చేసుకున్నారు. అయితే రుచితకు దినేష్ ఫోన్ చేసి మాట్లాడుతుండగా గమనించిన ఆమె తమ్ముడు రోహిత్
మన పరువు తీసినవాడితో ఎందుకు మాట్లాడుతున్నావని ప్రశ్నించగా ఇద్దరి మధ్య వాగ్వాదం చోటు-చేసుకుంది. ఈ క్రమంలో కోపోద్రిక్తుడైన తమ్ముడు అక్క రుచితను చంపి ఉంటాడని మృతురాలి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు సంఘటనా స్థలాన్ని వెళ్లిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అపహాస్యం



వారం రోజులుగా పార్లమెంటులో ప్రతిష్ఠంభన కొనసాగుతూనే ఉంది. సమస్యలపై చర్చించాలన్న ఆసక్తి అధికార విపక్షాలకు లేకుండా పోయింది. సభ ప్రారంభం కాగానే గోడవ చేయడం విపక్షాల వంతు అయితే వాయిదా వేయడం స్పీకర్ విధిగా మారింది. సోమవారం ఉద్యం కూడా ఇదే తరహాలో మధ్యాహ్నానికి సభ వాయిదా పడింది. దీనిబదులు సమస్యలు ముందుకు వేసుకుని ఏరోజు ఏది చర్చించాలన్నది నిర్ణయం తీసుకోవచ్చు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివిధ రూపాల్లో చర్చించేందుకు ఉన్న అవకాశాలను వినియోగించు కోవాలి. కానీ ప్రతిష్టంభనతో సాధించేదేమీ లేదని ఇరు పక్షాలు కూడా గుర్తించాలి. ఇప్పుడు వర్షాకాల సమావేశాలు సైతం ఒక్కటంటే ఒక్క సమస్యపై చర్చించడం లేదు. ఈనెల 21న పార్లమెంట్ సమావేశాలు మొదలయ్యాయి. నేటికీ ఒక్క సమస్యపైనా చర్చలేదు. చర్చకు సిద్ధమని అధికార పక్షం చెబుతున్నా.. విపక్షాలకు మాత్రం అవకాశం ఇవ్వడం లేదు. భారతదేశం, ప్రజాస్వామ్యం గురించి గొప్పలు చెప్పడం మనకు బాగా అలవాటయ్యింది. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన పార్లమెంట్ అధికారంలో ఉన్న ఒకరిద్దరు నేతల కనుసన్నల్లో సాగుతున్నాయి. ఎందుకిలా అన్న ఆలోచన కూడా చేయడం లేదు. ఇదేదో అధికార,విపక్షాల సమస్యగా చూస్తున్నారు. ఇక్కడ 140కోట్ల ప్రజలంతా ఆందోళనలతో ఉన్నా పట్టించుకోవం లేదు. వరదలతో దేశం మునుగుతున్నా చర్చించడం లేదు. భారతదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మేడిపండు చందంగా మారిందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. వ్యక్తిస్వామ్యం, నిరంకుశత్వం ప్రబలిపోతోంది. పార్లమెంట్, అసెంబ్లీల్లో ప్రజల సమస్యల పై చర్చ జరగడం లేదు. అధికార విపక్షాలు కలసి ఇదేదో తమ సొంత జాగీరుగా భావించి.. సమావేశాలను నడుపుకుంటున్నారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా ఇదే తంతు సాగుతోంది. బిజెపి అధికారం చేపట్టిన తరవాత అసలు సమస్యలపై చర్చ అన్నది మరచిపోయారు. సమస్య ఏదైనా పార్లమెంటులో చర్చకు రావడం లేదు. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీల్లో ఇదే పద్దతి సాగు తోంది. రాష్ట్రాల్లో కూడా అధికార పార్టీ నేతలు చర్చలకు అవకాశం ఇవ్వడం లేదు. ఇకపోతే చట్టసభల్లో చర్చించకుండానే చట్టాలు వస్తున్నాయి. చట్టసభల్లోచర్చించకుండా సమస్యలను దాట వేస్తున్నారు. ఎందుకిలా చేస్తున్నామన్న ఆలోచనచేయడం లేదు. రాబోయే తరాలకు ఎలాంటి సందేశం ఇవ్వబోతున్నారో చెప్పడం లేదు. అధికార, విపక్షాలు తమ రాజకీయ ఎజెండాతో పనిచేయడం వల్లనే ఇలా జరుగుతోంది. ఇలా ఒక్క సమస్యపైనా చర్చించకుండా కాలం గడిపేస్తున్నారు. దేశంలో పెరుగుతున్న ధరలు, జీఎస్టీ పెంపు, వరదలు, నిరుద్యోగం లాంటి అంశాలపై చర్చించి జవాబివ్వాలని ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్‌ను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ప్రతిపక్షాలు ప్రవేశ పెడుతున్న వాయిదా తీర్మానాలను సభాపతులు బుట్టదాఖలు చేస్తున్నారు. కనీసం సభావ్యవహారాల కమిటీ సమావేశాల్లో కూడా కీలక అంశాలపై చర్చకు సమయాన్ని కేటాయించేందుకు ప్రభుత్వం మనస్ఫూర్తిగా ముందుకు రావడం లేదు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైనప్పుడల్లా ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రతి అంశంపై చర్చించడానికి తాము సిద్ధమని ప్రధాని మోడీ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించడం ఆనవాయితీగా మారింది. తొలిరోజు ప్రధాని మోడీ కూడా సభ సజావుగా సాగాలని, ఈ సమావేశాలకు ప్రాధాన్యం ఉందని అంటున్నారు. అయితే పార్లమెంట్ సమావేశమైన తర్వాత అలాంటి సుహృద్భావ వాతావరణం మాత్రం కనపడడం లేదు. నిజంగా ఎందుకు ఇలా చేస్తున్నారో బిజెపి అగ్రనేతలు చెప్పాలి. ఎందరో కొత్త సభ్యులు పార్లమెంట్ గడప తొక్కారు. వారికి రూల్స్ కూడా తెలియకుండానే సమావేశాలు వాయిదా పడుతున్నాయి. ఈ తరహా జరుగుతున్న సమావేశాలతో ప్రజలకు ఏం సమాధానం
చెబుతారో చెప్పాలి. పార్లమెంట్ సమావేశాలు జరిగినప్పుడల్లా అసలు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఎక్కడుందన్న అనుమానం కలుగుతుంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమై వారం రోజులైనప్పటికీ ఒక్కరోజు కూడా పార్లమెంట్ సరిగ్గా సాగలేదు. వాయిదా తీర్మానాలతో విపక్షాలు ఆందోళన చేస్తున్నారు. స్పీకర్లు వాయిదాలు వేస్తున్నాయి. తాజాగా పార్లమెంట్ వ్యవహారాల పరిస్థితి ఇది. పార్లమెంట్‌ను నడిపించేందుకు రాజనీతిజ్ఞత అవసరం. మనం ఉన్నదే ప్రజల కోసం అన్న కోణంలో అధికార పక్షం ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండి..సమస్యలపై చర్చించడం ద్వారా ప్రజలకు సందేశం ఇవ్వాలి. ఇలా నిరంకుశంగా వెళితే ఎంతటి వారికైనా ప్రజలు శిక్ష వేయక మానరు. మళ్లీ మాదే అధికారం అన్న అహంకార ధోరణి పనికిరాదు. పదేళ్లపాటు అధికారం వెలగబెట్టిన కాంగ్రెస్ అదేరీతిలో ప్రవర్తించి ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయింది. బిజెపి కూడా ఇదే ధోరణితో సాగితే ప్రజలు కూడా చాపచుట్టినట్లు చుట్టి బంగాళాఖాతంలో విసరేస్తారని గుర్తించాలి. చట్టసభల్లో ప్రజా సమస్యలను చర్చించేందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వాలి. వారు సమస్యలను ప్రస్తావిస్తే చర్చించాలి. చర్చల ద్వారా ప్రజల మనోగతాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయాలి. అప్పుడే చట్టసభలకు విలువ ఉంటుంది. గతంలో ఎప్పుడూ చర్చలకు ప్రాధాన్యం ఉండేది. సమస్యలపై తక్షణ చర్చలు చేపట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. చట్టసభలకు గౌరవం ఇనుమడించేలా అధికార విపక్షాలు కలిసి పనిచేయాలి. చట్టసభలను పాలకులే ఎక్కువగా గౌరవించాలి. ప్రజల సమస్యలపై చర్చించడం అలవాటు చేసుకోవాలి. ప్రజల సమస్యలపై చర్చించిన తరవాతనే విధాన నిర్ణయాలు తీసు కోవాలి. లేకుంటే

# పారిశుధ్య పనులకు పెద్దపీట సీజనల్ వ్యాధుల నివారణ ముఖ్యం

విజయవాడ: ప్రతి ఏటా వానాకాలంలో అంటు వ్యాధులు ప్రబలడం సర్వసాధారణంగా మారింది. చలికాంల వచ్చే సరికి స్వైన్ ఫ్లూ లాంటి వ్యాధులు విజృంభిస్తుంటాయి. పట్టణాలు,పల్లెలు అనే తేడా లేకుండా స్వచ్ఛంగా ఉంచాలని పదేపదే ప్రచారం చేస్తున్నా ప్రజలు పట్టించుకోవడం లేదు. ఎవరికి వారు తమకేంటన్న భావనతో అపరిశుభ్రతకు కారణమవుతున్నారు. రాష్ట్రంలో గతంలో ప్రజలు డెంగీ, తదితర వైరల్ జ్వరాలతో ఇబ్బందులు పడేవారు. ప్రజల నిర్లక్ష్యం కారణంగా పట్టణ్యాల్లోపారిశుద్యం కరువయ్యింది. చెత్త అవతల పడేస్తే అయిపోతందన్న భవనలో ప్రజలు ఉన్నారు. మురుగునీటి పారుదల సక్రమంగా లేకపోవడం వల్ల అంటువ్యాధులు ప్రజలను తీవ్రంగా భయపెట్టాయి. వర్షాకాలంలో బురదతో పాటు, మంచినీట సమస్య ప్రజలను వెన్నాడుతోంది. ఇకపోతే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నామని నాయకులు చెపుతున్నా వాస్తవం వేరే రకంగా కనిపిస్తోంది. పారిశుద్ధ్య లేమి కారణంగానే ఇటువంటి వ్యాధులు ప్రబలుతున్న విషయం సుస్పష్టం. ఈ క్రమంలో ప్రజలు పురపాలకసంస్థపై ధ్వజమెత్తుతున్నారు. అపరిశుభ్రత కారణంగా దోమలు విజృంభించడం, వింతవ్యాధులు విజృంభించడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నది. సీజనల్ వ్యాధుల నివారణ ప్రజల భాగస్వామ్యం తోనే సాధ్యమవుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. బహిరంగ ప్రదేశాలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీలు దోమల నివారణతో పాటుగా పారిశుద్ధ్య నిర్వహణ చేసేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ పైన దృష్టి సారించి, ప్రభుత్వ ప్రయత్నాలతో కలిసి రావాలి.ముఖ్యంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు సొంత ఇళ్లలోని పారిశుద్యం అత్యంత కీలకమైన అంశం. ఇళ్ళలో పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాల్సి ఉంది. ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యవంతం చేసి, పారిశుద్ధ్య నిర్వహణలో వారిని భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వ అధికారులు, పురపాలక ప్రతినిధులు కృషి చేస్తూనే ఉన్నారు. ఇళ్ళలో పారిశుధ్య నిర్వహణ చేపట్టి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని పదేపదే కోరుతున్నారు. ముఖ్యంగా దోమల వృద్ధికి అవకాశం ఉన్న ఉన్న నీటి తొట్లు, నీటి నిలువ ప్రదేశాల్లో నీటిని
తొలగించే చర్యలు తీసుకోవాలన్నారు. దీంతోపాటు ఇంటి మూలల్లో ఉన్న ఉపయోగంలో లేని వస్తువులను తీసివేసి, దోమల లార్వా వృద్ధికి అవకాశం లేకుండా చేసే చర్యలను చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పారిశుద్ధ్య నిర్వహణ పైన పైన దృష్టి సారించి సీజనల్ వ్యాధుల బారి నుంచి కాపాడుకునే ప్రయత్నం ప్రారంభిం చాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఇళ్ళ ముందు కానీ లేదా ఇంటి లోపల నీటి నిలువ ఉండే ప్రాంతాల్లో నీటిని తొలగించే ప్రయత్నం చేయడం లేదా వాటిపైన నూనెను చల్లడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. దీంతోపాటు ఇళ్లలో ఉన్న పనికిరాని లేదా ఉపయోగం లేని లేని వస్తువులను తొలగించుకోవాలని కోరారు. అప్పుడేసీజనల్ వ్యాధులను రాకుండా నిరోధించగలమని అన్నారు. కాలువల్లో వాడిపడేసిన

# రాజకీయ నిరంకుశం ప్రమాదం

**అధికారంలో ఉన్నప్పడే జాగ్రత్తలు అవసరం**

న్యూఢిల్లీ: అధికారం శాశ్వతమని ఏ రాజకీయ పార్టీ అయినా అనుకుంటే పొరపాటు. వివిధ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు ఆర్థిక క్రమశిక్షణతో పాటు,రాజకీయ క్రమశిక్షణ కూడా పాటించకుంటే మట్టికరచి పోతాయని గతంలో అనేక సందర్భాల్లో చూశాం. ఎన్టీఆర్ లాంటి వారు కూడా ప్రజాగ్రహంలో కొట్టుకు పోయారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఎపిలో జగన్, తెలంగాణలో కెసిఆర్ అడ్రస్ లేకుండా పోయారు. ప్రజలు ఛీదరించుకుంటే ఎంతటి వారైనా మట్టి కరవాల్సిందే. బెంగాల్లో కమ్యూనిస్టులు ఇదే ధోరణిలో 30ఏళ్లపాటు రాజ్యమేలారు. తమకు తిరుగు లేదన్న ధోరణిలో వారు ప్రజల ఆశలను, ఆకాంక్షలను పట్టించు కోలేదు. తమ నిరంకుశ పాలనకు ప్రజాస్వామ్యం, అభివృద్ధి ముసుగేసారు. కానీ అక్కడా మమతా బెనర్జీ లాంటి వారు పుట్టుకుని వచ్చారు. కమ్యూనిస్టులను కూకటి వేళ్లతో పెకిలించారు. అయితే ఆమె కూడా అదే ధోరణిలో నిరంకుశ పాలన సాగించడంతో ఇప్పుడు మమతా బెనర్జీ పునాదులు కూడా కదులుతున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అభివృద్దిని పక్కన పెట్టి బుజ్జగింపురాజకీయాలను చేస్తున్నారు. తెలంగాణలో ఇలాగే ఓటమికి ఓ రకంగా అది కెసిఆర్ వైఫల్యంగానే చూడాలి. ప్రజల్లో నిరసనలు నివురుగప్పితే నాయకుడనేవాడు ఏ పార్టీలో అయినా పుట్టుకుని వస్తారని గమనించాలి. అప్పుల కుప్ప చేసి పథకాలను ప్రకటించి ప్రజలను ఓట్ల రూపంలో మలచుకోవడంలో అధికార పార్టీ నేతలు ఆరితేరారు. దీంతో రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నాయి. ఈ అప్పులు
ఇప్పుడు తీర్చే శక్తి కూడా రాష్ట్రాలకు లేకుండా పోతున్నది. అందుకే ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి. కెసిఆర్ జగన్ ఇద్దరూ తమ ఇష్టం వచ్చినట్లుగా ముందుకు సాగుతూ ప్రజలను విశ్వాసంలోకి తీసుకోకుండా, కేవలం తన సొంత నిర్ణయాలతో మభ్యపెట్టే ప్రయత్నాలు చేశారు. అప్పులతో రాష్ట్రాలను కోలుకోకుండ చేశారు. అధికారంలో ఉన్నవారు అన్నింటికీ మసిపూసి మారేడుకాయ చేసే ప్రయత్నాలు మంచిది కాదు. ప్రజల్లో గూడు కట్టుకుంటున్న అసంతృప్తిని పసిగట్టడంలో నేతలు విఫలమవుతున్నారు. బిఆర్ఎస్ పార్టీలో ప్రజాస్వామ్యాన్ని మచ్చుకు కూడా కనిపించకుండా అంతా తామే అన్నట్టుగా కెసిఆర్, కెటిఆర్ వ్యవహారాలు నడుపుతున్నారు. అధికారం అంతా ఒక కుటుంబం వద్దనే కేంద్రీకృతమై ఉంటే జరిగే అనర్థాలకు జగన్, కెసిఆర్‌లు ప్రత్యక్ష ఉదాహరణలు. క్షేత్రస్థాయిలో ప్రజల మనోభావాలను తెలుసుకునే ప్రయత్నం చేయకుండా మీడియాను దూరం పెట్టారు. కేసీఆర్, జగగన్‌లు చిన్నపాటి విమర్శలను కూడా స్వీకరించలేని స్థితికి చేరుకున్నారు. ఫలితంగా ప్రజల మనోభావాలను తెలియ జేయడానికి పార్టీలో కూడా ఎవరూ సాహసించలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో వీరిద్దరూ ఇప్పుడు ప్రతిపక్షానికి కూడా పనికి రాకుంఆ పోతున్నారు.

# ఆత్మహత్యకు పాల్పడబోయిన యువకుడు

హైదరాబాద్: దుర్గంచెరువులో దూకి ఆత్మహత్యకు యత్నించిన యువకుడిని చాకచక్యంగా కాపాడిన హైడ్రా డీఆర్ఎఫ్ సిబ్బంది తిరుపతియాదవ్, సంతోష్‌చారి, మహ్మద్ ఇమ్రాన్‌లను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అభినందించారు. ఈ నెల 25న రామిరెడ్డి అనే యువకుడు దుర్గంచెరువు తీగల వంతెన అంచున నిలబడి చెరువులోకి దూకి ఆత్మహత్యకు ప్రయత్నించగా.. అక్కడే విధుల్లో ఉన్న డీఆర్ఎఫ్ సిబ్బంది కాపాడింది. రామిరెడ్డిని మాటల్లోపెట్టి.., దృష్టి మరల్చి.. క్షణాల్లో కాపాడిన తిరుపతి యాదవ్‌ను కమిషనర్ అభినందించారు. అక్కడే విధుల్లో ఉండి.. యువకుడిని కాపాడేందుకు సహకరించిన సంతోష్ చారి, మహ్మద్ ఇమ్రాన్‌లను కూడా శాలువ కప్పి సన్మానించారు. దుర్గం చెరువు వంతెనపై వీరు నిలుచుండగా.. రంధ్రాలను శుభ్రం చేస్తున్నప్పుడు ఓ యువకుడు దూకేందుకు యత్నిస్తున్న దృశ్యాలను చూశామని.. ఒకవైపు అతిడిని దూకకుండా మాటల్లో పెట్టి... మరో వైపునుంచి వచ్చి కాపాడినట్టు- ఆ ముగ్గురు డీఆర్ ఎఫ్ ఉద్యోగులు కమిషనర్‌కు వివరించారు.

# నిండుకుండలా సాగర్ జలాశయం

నల్గొండ: ఎగువ నుంచి భారీగా వరద నీరు చేరుతుండటంతో సోమవారం నాగార్జున సాగర్ డ్యాం నిండుకుండను తలపిస్తుంది. శ్రీశైల ప్రాజెక్టు నుంచి 93,127 క్యూసెక్కుల వరద సాగర్‌కు వచ్చి చేరుతున్నది. ఇప్పటికే పూర్తి స్థాయి నీటిమట్టానికి చేరుకోవడంతోపాటు- ఎగువ నుంచి పెద్ద ఎత్తున వరద వస్తుండటంతో క్రస్టు గేట్లను ఎత్తడానికి అధికారులు సిద్ధమవుతున్నారు. మంగళవారం ప్రాజెక్టు రెండు గేట్లను ఎత్తే అవకాశం ఉన్నట్లు- తెలుస్తుంది. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 583.8 అడుగులుగా ఉంది. ప్రాజెక్టులో గరిష్ఠంగా 312.05 టీ-ఎంసీల నీటిని నిల్వ చేయవచ్చు. ఇప్పుడు 293.97 టీ-ఎంసీల నీరు ఉన్నది. మరో 18 టీ-ఎంసీల నీరు వస్తే నాగార్జున సాగర్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యానికి చేరుతుంది. ఇక శ్రీశైలం జలాశయానికి వరద కొనసాగుతున్నది. ప్రస్తుతం రెండు గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.



ఎడిటర్ : సి. శేఖర్ యం

# కేంద్రం కానుక.. 14 డే కేర్ క్యాన్సర్ కేంద్రాలు

కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశ వ్యాప్తంగా క్యాన్సర్ కేంద్రాలను విస్తరించేందుకు నిర్ణయించుకున్న కేంద్ర ప్రభుత్వం .. ఏపీకి శుభవార్త చెప్పింది.

కేంద్ర ప్రభుత్వం క్యాన్సర్ రోగుల కోసం ఒక కీలక ప్రకటన చేసింది. దేశవ్యాప్తంగా డే కేర్ క్యాన్సర్ కేంద్రాలను విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం రెడీ అవుతోంది. దీనిలో భాగంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను 200కు పైగా కొత్త క్యాన్సర్ డే కేంద్రాలను ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

ఏపీ: దేశంలో క్యాన్సర్ రోగుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2025-26 నాటికి దేశవ్యాప్తంగా 200కు పైగా డే కేర్ క్యాన్సర్ కేంద్రాలను ఏర్పాటు చేయనుంది. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు 14 కేంద్రాలను కేటాయించింది. అనంతపురం, కర్నూలు, కృష్ణా, విజయనగరం వంటి జిల్లాల్లో ఈ కేంద్రాలు రానున్నాయి. వీటి ద్వారా క్యాన్సర్ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి తెలిపారు.

ప్రస్తుతం మన సమాజాన్ని పట్టి పీడిస్తున్న మహమ్మారుల్లో క్యాన్సర్ ముందు వరుసలో ఉంటుంది. ప్రతి ఏటా వేల మంది క్యాన్సర్ బారిన పడుతున్నారు. ఈ మహమ్మారి గురించి సరైన అవగాహన లేక.. తొలి దశలోనే గుర్తించకపోవడంతో.. చాలామంది క్యాన్సర్ బాధితులు ప్రాణం పోగొట్టుకుంటున్నారు. నేటికి కూడా మన దేశంలో క్యాన్సర్‌కు సరైన ట్రీట్‌మెంట్ లభించడం లేదు. ధనవంతులైతే విదేశాలకు వెళ్లి క్యాన్సర్ చికిత్స పొందుతుంటారు. ఈక్రమంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశ వ్యాప్తంగా క్యాన్సర్ కేంద్రాలను విస్తరించేందుకు నిర్ణయించుకున్న కేంద్ర ప్రభుత్వం .. ఏపీకి శుభవార్త చెప్పింది.

కేంద్ర ప్రభుత్వం క్యాన్సర్ రోగుల కోసం ఒక కీలక ప్రకటన చేసింది. దేశవ్యాప్తంగా డే కేర్ క్యాన్సర్ కేంద్రాలను విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం రెడీ అవుతోంది. దీనిలో భాగంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను 200కు పైగా కొత్త క్యాన్సర్ డే కేంద్రాలను ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ 200 కేంద్రాల్లో.. 14 డే కేర్



క్యాన్సర్ కేంద్రాలను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి ప్రతాపరావు జాదవ్ లోక్‌సభ వేదికగా ప్రకటించారు. వీటి ద్వారా క్యాన్సర్ రోగులకు మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో ఈ 14 డే కేర్ కేంద్రాలు రానున్నాయి. అనంతపురం, అన్నమయ్య, అల్లూరి సీతారామరాజు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, బాపట్ల, కర్నూలు, కాకినాడ, కృష్ణా, ప్రకాశం, పల్నాడు, తూర్పుగోదావరి, నంద్యాల, విజయనగరం, ఎన్టీఆర్ జిల్లాల్లో వీటిని ఏర్పాటు చేయనున్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లు, ఎన్‌హెచ్‌ఎం కింద ఇప్పటి వరకు దేశంలోని 10.18 కోట్ల మంది మహిళలకు గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు నిర్వహించామని.. ఇది ఒక ముఖ్యమైన మైలురాయి అని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. అలానే వైద్య విద్యను మెరుగుపరచడానికి కూడా కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోంది. పీఎంఎస్‌ఎస్‌వై పథకం కింద 19 ఎయిమ్స్‌లలో యూజీ కోర్సులు ప్రారంభించారు. అంతేకాకుండా, ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో యూజీ, పీజీ సీట్ల సంఖ్యను కూడా పెంచారు. అండర్ గ్రాడ్యుయేట్ సీట్లు 51,348 నుంచి 1,15,900కు పెరిగాయి. అలానే పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్లు 31,185 నుంచి 74,306కు పెరిగాయని తెలిపారు. అలానే 'ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన' పథకం కింద ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 41 కోట్ల ఆయుష్మాన్ కార్డులను సృష్టించామని ప్రతాపరావు జాదవ్ తెలిపారు.



## ఆటోడ్రైవర్లకు శుభవార్త.. అకౌంట్లోకి డబ్బులు..

ఏపీ: ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రారంభించనుంది. అయితే అదే రోజున ఆటోడ్రైవర్లకు కూడా ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించింది. మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఈ విషయాన్ని వెల్లడించారు. ఐదు రకాల బస్సులలో రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామని.. అలాగే ఆటోడ్రైవర్లకు కూడా అదేరోజు ఆర్థిక సాయం అందిస్తామని అచ్చెన్నాయుడు తెలిపారు.

ఏపీలోని ఆటోడ్రైవర్లకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుడ్ న్యూస్ వినిపించింది. ఆటోడ్రైవర్లకు ఆర్థిక సాయం అందించనుంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రారంభించే ఆగస్ట్ 15వ తేదీన ఆటోడ్రైవర్లకు కూడా ఆర్థిక సాయం అందించనుంది. ఈ విషయాన్ని సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే ప్రకటించగా.. తాజాగా ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కూడా ఇదే విషయాన్ని వెల్లడించారు. ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే.. తమ ఉపాధి దెబ్బతినే అవకాశం ఉందని ఆటోడ్రైవర్ల నుంచి ఆవేదన వ్యక్తమవుతోంది. పొరుగున ఉన్న తెలంగాణలోనూ ఇదే విషయమై ఆటోడ్రైవర్ల నుంచి అసంతృప్తి, ఆందోళన వ్యక్తమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఏపీ ప్రభుత్వం ఇలాంటి ఇబ్బందులు రాకుండా.. మహిళలకు ఫ్రీ బస్ జర్నీ అమలు చేయనున్న ఆగస్ట్ 15వ రోజునే ఆటోడ్రైవర్లకు కూడా ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించినట్లు సమాచారం.

మరోవైపు తెలంగాణలో మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేస్తున్నారు. మహాలక్ష్మి పథకం కింద తెలంగాణ వ్యాప్తంగా ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సులలో ఉచిత బస్సు ప్రయాణం సదుపాయం కల్పిస్తున్నారు. అయితే మహిళలకు ఉచిత బస్సు పథకం కారణంగా తమ ఉపాధి దెబ్బతిందని, ఆటోలు ఎక్కేవారు లేకుండా పోయారని ఆటోడ్రైవర్లు వాపోతున్నారు. ఆటో నడుపుతూ నాలుగు రాళ్లు వెనకేసుకునే తమకు.. గిరాకీలు పడిపోయాయని ఆవేదన చెందుతున్నారు. ఈ క్రమంలోనే ఏపీ ప్రభుత్వం ముందు చూపుతో.. ఆటోడ్రైవర్లకు ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు ఏపీలోనూ రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేయనున్నారు. ఐదు రకాల బస్సు సర్వీసులలో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటించిన సంగతి తెలిసిందే. పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, సిటీ ఎక్స్‌ప్రెస్ వంటి బస్సులలో ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం అమలుచేసే అవకాశాలు ఉన్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా మహిళలకు జీరో ఫేర్ టికెట్లు ఇవ్వాలని సీఎం చంద్రబాబు ఇప్పటికే రవాణాశాఖ అధికారులకు సూచించారు. అందులో ప్రయాణం వివరాలు, పథకంతో ఆదా అయిన డబ్బుల వివరాలు వంటివి పొందుపరచాలని సూచించారు. మొత్తంగా ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న ఉచిత బస్సు ప్రయాణం పథకం ఆగస్టు 15 నుంచి ఏపీలోని మహిళలకు అందుబాటులోకి రానుంది.

## ఏనుగుల దాడిలో రైతు మృతి.. ఆదుకుంటామన్న ఏపీ డిప్యూటీ సీఎం



చిత్తూరు: జిల్లాలో ఏనుగుల దాడిలో రామకృష్ణంరాజు అనే రైతు మృతి చెందడంతో విషాదం నెల కొంది. సోమల మండలం కొత్తూరులో జరిగిన ఈ ఘటనపై గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రైతు కుటుంబానికి పరిహారం అందించాలని అధికారులను ఆదేశించారు. ఇదిలా ఉండగా తిరుమలలో చిరుత సంచారం కలకలం రేపింది. అడవుల విస్తీర్ణం తగ్గడం.. పెరుగుతున్న పట్టణీకరణ.. మారుతున్న వాతావరణ పరిస్థితులు.. కారణాలు ఏవైనా కానీ.. జీవి వైవిధ్యంలో పెను మార్పులు సంభవించాయి. ఫలితం అడవుల్లో ఉండాల్సిన జంతువులు జనవాసాల్లోకి వచ్చేస్తున్నాయి. అటవీ సరిహద్దు ప్రాంతాల్లోకి ప్రవేశిస్తున్న జంతువులు.. అమాయకులపై దాడి చేసి ప్రాణాలు తీస్తున్నాయి. ఇప్పటి వరకు మనం పులి సంచారం, దాడుల్లో చనిపోయిన వ్యక్తుల గురించి ఎక్కువగా విన్నాం. కానీ ఇప్పుడీ జాబితాలోకి ఏనుగులు కూడా చేరాయి. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో విచారకర సంఘటన చోటు చేసుకుంది. ఏనుగుల దాడిలో రైతు చనిపోయాడు. ఏనుగుల దాడిలో ఓ రైతు మృతి చెందారు. సోమల మండలం కొత్తూరులో ఈ దుర్ఘటన వెలుగు చూసింది. ఏనుగులు గుంపు దాడి చేయడం వల్ల రామకృష్ణంరాజు అనే రైతు దుర్మరణం పాలయ్యారు. ఈ సంఘటనతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. అలానే రైతు మృతికి నిరసనగా గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. న్యాయం జరిగే వరకు రామకృష్ణంరాజు మృతదేహాన్ని కదిలించేది లేదని వారంతా భీష్మించుకున్నారు. విషయం తెలుసుకున్న చిత్తూరు డీఎఫ్ఓ ఈ ఘటనపై విచారణ జరిపేందుకు సంఘటన స్థలానికి వెళ్లారు.

అయితే అటవీశాఖ నిర్లక్ష్యం వల్లే రైతు రామ కృష్ణంరాజు చనిపోయాడని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామస్తులు రాత్రి నుండి మృతదేహాన్ని తరలించడానికి నిరాకరిస్తున్నారు. తమకు న్యాయం జరిగే వరకు రామకృష్ణంరాజు మృతదేహాన్ని పోస్టుమార్టంకు పంపేది లేదని తేల్చి చెప్పారు. అటవీ శాఖ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు నిరసనకు దిగారు. ఈ సంఘటన కాస్త ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు తెలిసింది. ఏనుగుల దాడిలో రైతు రామకృష్ణంరాజు చనిపోవడం పట్ల పవన్ కళ్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అటవీ శాఖ అధికారులతో మాట్లాడి సంఘటన గురించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏనుగుల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ రైతులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలానే చనిపోయిన రామకృష్ణంరాజు కుటుంబానికి పరిహారం అందించాలని పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు.

# ఇకపై వాట్సాప్‌కే రిజిస్టర్డ్ డాక్యుమెంట్

ఏపీ: రిజిస్ట్రేషన్ ప్రక్రియ మరింత సులభతరం కానుంది. ఇకపై ఆస్తి రిజిస్ట్రేషన్ పూర్తయిన వెంట నే, కొనుగోలుదారులకు ఒరిజినల్ డాక్యుమెంట్ కాపీ నేరుగా వాట్సాప్‌లో అందుతుంది. విశాఖపట్నంలో ఈ సేవలు ప్రారంభమయ్యాయి. రిజిస్ట్రేషన్ సమయంలో కొనుగోలుదారు మొబైల్ నంబర్ ఇవ్వాల్సి ఉంటుంది. ఆధార్‌తో సరిపోల్చిన తర్వాత, డాక్యుమెంట్ వాట్సాప్‌కు పంపబడుతుంది. ఈ విధానం పారదర్శకతను పెంచుతుందని అధికారులు భావిస్తున్నారు. అసలు డాక్యుమెంట్లను సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో బయోమెట్రిక్ ద్వారా పొందవచ్చు. ఆ వివరాలు..

ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకుంటుంది. దీనిలో భాగంగానే రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేశ్.. వాట్సాప్ ద్వారానే బర్త్, డెత్ సర్టిఫికెట్లు అందించే ఏర్పాట్లు చేశారు. ప్రస్తుతం ఏపీలో వాట్సాప్ ద్వారానే సుమారు 300 సేవలు ప్రజలకు అందుతున్నాయి. రిజిస్ట్రేషన్ల శాఖ .. ఇప్పుడు వాట్సాప్‌లో సేవలు అందించేందుకు ముందుకు వచ్చింది. దీనిలో భాగంగా ఇకపై ఏదైనా ఆస్తిని రిజిస్టర్ చేసినప్పుడు అందుకు సంబంధించిన ఒరిజనల్ డాక్యుమెంట్ నేరుగా కొనుగోలుదారుడి మొబైల్ వాట్సాప్ నంబరుకు పంపిచేలా ఏర్పాటు చేశారు. రిజిస్ట్రేషన్ల శాఖ తాజా నిర్ణయం ప్రక్రయ ఇకపై ఏదైనా ఆస్తిని రిజిస్టర్ చేస్తే.. ఆ ప్రక్రియ పూర్తయిన వెంటనే ఒరిజనల్ డాక్యుమెంట్ కాపీని.. కొనుగోలుదారుడి వాట్సాప్ నంబరుకి పంపేలా ఏర్పాటు చేశారు. ఈ సర్వీసు శుక్రవారం నుంచి విశాఖపట్నం జిల్లాలో అందుబాటులోకి వచ్చింది.

ఇంతకు ముందు వరకు కూడా సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో.. రిజిస్టర్డ్ డాక్యుమెంట్‌ని.. డాక్యుమెంట్ రైటర్లే సాయంత్ర వేళ తీసుకుని.. ఆ తర్వాత వారికి వీలు కుదిరినప్పుడు తీరిగ్గా కొనుగోలు దారులకు అందిస్తుండేవారు. ఇందుకోసం గతంలో రిజిస్ట్రేషన్ సమయంలో నామినీ పేరు ఎంటర్ చేయించేవారు. అయితే ఇప్పుడు రిజిస్ట్రేషన్ల శాఖ కొత్తగా కార్డ్ 2.0 సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేసింది. దీని వల్ల కొనుగోలు దారుడు.. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ కాపీని.. తన మొబైల్ వాట్సాప్ ద్వారా వెంటనే పొందే అవకాశం కలగనుంది. ఇందుకోసం ఇప్పుడు రిజిస్ట్రేషన్ సమయంలో.. ఆస్తి కొనుగోలుదారు మొబైల్ నంబర్ ఇవ్వమని అడుగుతున్నారు. దీని వల్ల రిజిస్ట్రేషన్ పూర్తయిన వెంటనే డాక్యుమెంట్ వాట్సాప్‌లో పంపే అవకాశం లభిస్తుంది. ఈ కొత్త విధానం రిజిస్ట్రేషన్ల శాఖలో పారదర్శకతను పెంచడానికి దోహదం చేస్తుందని అధికారులు ఆశిస్తున్నారు. ఇక రిజిస్ట్రేషన్ సమయంలో ఆస్తి కొనుగోలుదారు మొబైల్ నంబర్ ఇవ్వాలి. ఆ నంబర్‌ను ఆధార్‌తో సరి పోల్చి చూస్తారు. సేమ్ అని తెలిశాక.. రిజిస్ట్రేషన్ అయిపోయిన తర్వాత, డాక్యుమెంట్ డిజిటల్‌గా స్కాన్ చేస్తారు. వెంటనే ఆ డాక్యుమెంట్ కాపీని రిజిస్ట్రేషన్ సమయంలో ఎంటర్ చేసిన వాట్సాప్ నంబరుకు సెండ్ చేస్తారు. దీంతో కొనుగోలు దారుడు దానిని మొబైల్‌లో చూసుకోవచ్చు. ఆ తర్వాత, కొనుగోలుదారు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి బయోమెట్రిక్ వేసి అసలు డాక్యుమెంట్ తీసుకోవాలి. ఇంతకు ముందులా డాక్యుమెంట్‌ను రైటర్లకు ఇవ్వరు. నేరుగా వాట్సాప్‌కి.. ఆ తర్వాత కొనుగోలుదారు వెళ్లి తీసుకునే వెసులుబాటు కల్పించారు.

ఈ కొత్త అప్‌డేట్ గురించి విశాఖపట్నం రిజిస్ట్రేషన్ల శాఖ డీఐజీ బాలకృష్ణ మాట్లాడుతూ.. రిజిస్ట్రేషన్ల శాఖలో పారదర్శకత పెంచాలనే ఉద్దేశంతోనే ఈ సర్వీసును అందుబాటులోకి తీసుకువచ్చాము. దీనివల్ల ఎవరి డాక్యుమెంట్ వారికే అందుతుంది. అలానే ఒకరి డాక్యుమెంట్‌ను మరొకరు చూసేందుకు అవకాశం ఉండదు. అయితే రిజిస్ట్రేషన్ సమయంలో వాడుకలో ఉన్న కరెక్ట్ మొబైల్ నంబరు ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు.

## హరి హర వీరమల్లు ఫ్రీ షోలు..

ఏపీ: పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన 'హరి హర వీరమల్లు' చిత్రం విడుదలైన సంగతి తెలిసిందే. విడుదల తర్వాత మిశ్రమ స్పందన లభించినప్పటికీ, తాజాగా జనసేన ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ పవన్ అభిమానులకు ఒక శుభవార్తను అందించారు. రాజానగరం నియోజకవర్గంలో విద్యార్థుల కోసం ఉచితంగా సినిమా ప్రదర్శన ఏర్పాటు చేశారు. చరిత్రను తెలుసుకునే అవకాశం కల్పిస్తున్న ఈ చిత్రం విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకుంటుందని ఆశిద్దాం. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తాజాగా నటించిన చిత్రం హరి హర వీరమల్లు. పవన్, నిధి అగర్వాల్ జంటగా నటించిన ఈ భారీ బడ్జెట్ చిత్రం జులై 24న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాను మెగా సూర్య బ్యానర్ పై ఏ ఎం రత్నం నిర్మించగా.. ఏ ఎం జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి సారధ్యంలో తెరకెక్కిం ది. ఇక సినిమా విడుదలకు ముందు నుంచే ట్రైలర్లు, పాటలతో మూవీపై హైప్ పెంచిన వీరమల్లు.. విడుదల తర్వాత మాత్రం మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. అయితే ఏపీలోని ఉత్తరాంధ్ర, తూర్పు గోదావరి వంటి ప్రాంతాల్లో ఆల్ టైమ్ రికార్డ్ నంబర్ గ్రాస్ సాధించినట్లు సమాచారం.

ఇదిలా ఉంటే తాజాగా జనసేన పార్టీ ఎమ్మెల్యే ఒకరు.. పవన్ ఫ్యాన్స్‌కి గుడ్ న్యూస్ చెప్పారు. అదేంటంటే.. నేడు ఏపీలోని పలు ప్రాంతాల్లో హరి హర వీరమల్లు సినిమా ఫ్రీ షోలు వేయనున్నారు. జనసేన ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ అద్వర్యంలో రాజానగరం నియోజవర్గంలోని పలు ప్రాంతాల్లో ఈ సినిమాను ప్రదర్శించనున్నారు. ఈ మేరకు ఓ పోస్టర్ రిలీజ్ చేశారు. అయితే అందరికి ఈ ఫ్రీ షో చూసేందుకు అవకాశం లేదు. నియోజకవర్గంలోని మూడు మండలాల్లో గవర్నమెంట్ స్కూల్, కాలేజీలలో చదివే 9, 10వ తరగతి విద్యార్థులు, అలానే ఇంటర్, డిగ్రీ చదివే విద్యార్థులను మాత్రమే హరి హర వీరమల్లు ఫ్రీ షోకు అనుమతించనున్నారు. నేడు అనగా జులై 27 ఆదివారం సీతానగరంలోని గీత సినిమాస్‌లో ఉచితంగా హరిహర వీరమల్లు సినిమాను ప్రదర్శించనున్నారు.

అలాగే కోరుకొండలోని రామకృష్ణ థియేటర్‌లో కూడా హరి హర వీరమల్లు ఫ్రీ షోలు వేయనున్నారు. భారతీయ చరిత్ర, సంస్కృతి వంటి విషయాలను ఈ తరం విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో హరిహర వీరమల్లు సినిమాను విద్యార్థులకు ఉచితంగా చూపించబోతున్నట్టు ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ తెలిపారు. అలానే రాజనగరంతో పాటుగా మరి కొన్ని ప్రాంతాల్లో కూడా హరి హర వీరమల్లు ఫ్రీ షోలు వేయనున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో ఉంటున్న తెలుగు అధికారులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల కోసం ఏపీ భవన్‌లో రెండు రోజుల పాటు హరి హర వీరమల్లు సినిమాను ప్రదర్శించనున్నారు. శని, ఆదివారాలు(జులై 26, 27) రెండు రోజులు ఏపీ భవన్‌లోని అంబేద్కర్ ఆడిటోరియంలో ఈ చిత్రాన్ని ప్రదర్శించేందుకు ఏర్పాట్లు చేశారు. ఇక ఈ నెల 24న విడుదలైన వీరమల్లు సినిమా.. పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం అయ్యాక విడుదలైన తొలి సినిమా కావడంతో.. ఈ సినిమా విడుదల కోసం సినీ ప్రియులు, అభిమానులు ఆసక్తిగా ఎదురు చూశారు.

## నగర, పట్టణ వాసులకు అలర్ట్..

ఏపీ: అనధికారిక లేఅవుట్లలో ప్లాట్లు కొన్నవారికి గుడ్ న్యూస్.. అనుమతులు లేని లేఅవుట్లను క్రమబద్ధీకరించుకునేందుకు ఏపీ ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది. లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ ఇందుకోసం తెచ్చింది. తాజాగా ఎల్‌ఆర్‌ఎస్ అమలు కోసం ఏపీ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. వీటి ప్రకారం 2025 జూన్ 30 వరకూ వేసిన లేఅవుట్లను క్రమబద్ధీకరించుకునేందుకు అవకాశం ఉంది. రాష్ట్రంలో అనుమతులు లేకుండా వేసిన లేఅవుట్ల క్రమబద్ధీకరణకు ఏపీ ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది. అయితే రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (సీఆర్డీఏ)కు మాత్రం మినహాయింపు ఇచ్చారు. సీఆర్డీఏ మినహా రాష్ట్రంలోని పట్టణాభివృద్ధి సంస్థలు, నగరపాలక సంస్థలు, పురపాలక సంస్థలలో అనుమతులు లేని లేఅవుట్లను క్రమబద్ధీకరించుకునేందుకు అవకాశం కల్పిస్తున్నారు. లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ అమలుకు సంబంధించిన మార్గదర్శకాలను ఏపీ ప్రభుత్వం తాజాగా విడుదల చేసింది. ఏపీ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ శనివారం ఈ గైడ్‌లైన్స్ జారీ చేసింది. జూన్ 30కి ముందు వేసిన లేఔట్లను ఈ పథకం వర్తిస్తుంది. దీని ద్వారా రాష్ట్రంలోని సుమారు 18000 ఎకరాల్లో వేసిన అనధికారిక లేఅవుట్లను క్రమబద్ధీకరించుకునే వీలుందని లెక్కలు చెప్తున్నాయి. ఎల్‌ఆర్‌ఎస్ స్కీమ్ కోసం ఆగస్ట్ ఒకటో తేదీ నుంచి పోర్టల్ అందుబాటులోకి తేనున్నారు. అలాగే 2014-19 సమయంలో నిర్దేశించిన బేసిక్ ధరలనే ఇప్పుడు కూడా ఎల్‌ఆర్‌ఎస్ కోసం అమలు చేయనున్నారు. అయితే ఎల్‌ఆర్‌ఎస్‌లో నిర్ణయించిన ధరను.. స్థానిక సబ్ రిజిస్ట్రార్ ధరలతో పోల్చి.. ఏది తక్కువగా ఉంటే దానిని వసూలు చేస్తారు. మరోవైపు ఎల్‌ఆర్‌ఎస్ అప్లికేషన్ కోసం 90 రోజులు గడువు ఉండనుంది. పదిశాతం ఓపెన్ స్పేస్ లేకపోతే 14 శాతం అదనపు ఛార్జీలు విధిస్తారు.

## దుర్గగుడిలో సేవ ఇకపై ఆన్‌లైన్‌లోనే



విజయవాడ: తిరుమల తరహాలో విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలోనూ భక్తులకు సేవా చేసే అవకాశం కల్పించారు. అమ్మవారి సేవలో పాల్గొనడానికి ఆసక్తి ఉన్న భక్తులు దేవస్థానం వెబ్‌సైట్‌లో పేరు నమోదు చేసుకోవచ్చు. ఎంపికైన వారికి ఉచిత వసతి, భోజనంతో పాటు అమ్మవారి దర్శనం కూడా కల్పిస్తారు. రోజుకు 200 మందికి ఈ సేవలో పాల్గొనే అవకాశం ఉంటుంది. భక్తులకు సహాయం చేయాలనుకునే వారికి ఇది ఒక మంచి అవకాశం. చాలా మంది భక్తులు.. తిరుమల శ్రీవారి ఆలయం సేవ చేయడానికి తరలి వస్తుంటారు. ఇప్పటి వరకు కేవలం తిరుపతిలోనే ఉన్న ఈ సౌకర్యాన్ని ఇకపై విజయవాడ దుర్గమ్మ ఆలయంలో కూడా ప్రవేశ పెట్టనున్నారు. ఈక్రమంలో ఆలయ అధికారులు దుర్గమ్మకు సేవ చేయాలని భావించే భక్తులు, సేవా బృందాలకు అవకాశం కల్పించారు. దుర్గమ్మకు సేవా చేయాలని ఆసక్తి ఉన్న భక్తులు దరఖాస్తు చేసుకోవడం కోసం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభించారు. ఈకార్యక్రమం ద్వారా దుర్గమ్మ సన్నిధిలో.. అమ్మ వారి దర్శనానికి వచ్చే భక్తులకు నిస్వార్థంగా ఉచిత సేవ చేసే.. సేవకులు, భక్త బృందాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి.. వారి సేవలు వినియోగించుకునేందుకు ఆలయ అధికారులు రెడీ అవుతున్నారు. ఇందుకోసం ఆసక్తి ఉన్న భక్తులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దుర్గమ్మ సేవకు రిజిస్ట్రేషన్ చేసుకున్న సేవకులను.. భక్తులుకు మంచి నీరు, అన్న ప్రసాద వితరణ, ఉచిత ప్రసాద పంపిణీ, దర్శనం క్యూ లైన్ల నిర్వహణ, సెల్‌ఫోన్లు, లగేజ్ భద్రపరిచే రూమ్, క్లోక్ రూమ్, చెప్పుల స్టాండ్, భక్తుల ఫీడ్ బ్యాక్ కౌంటర్, దేవస్థానం బస్ క్యూ, పార్కింగ్, లిఫ్ట్ క్యూ, టోల్ గేట్ వద్ద వాహనాలు కంట్రోల్ వంటి చోట్ల.. ఆలయ అధికారులు వారి సేవలు వినియోగించుకోనున్నారు.

# ఆ ప్రాంతాన్ని విశాఖలో కలపాలని డిమాండ్

ఆంధ్రప్రదేశ్: రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన చర్చ మళ్ళీ మొదలైంది. శృంగవరపుకోట నియోజకవర్గాన్ని విశాఖపట్నం జిల్లాలో కలపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరుతున్నారు. విశాఖలో కలిస్తే తమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ప్రజలు భావిస్తున్నారు. ఈ మేరకు ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. త్వరలో భోగాపురం విమానాశ్రయం రానుండటంతో విశాఖలో విలీనం కోసం ప్రజలు పట్టుబడుతున్నారు. ఈ డిమాండ్ వెనక కారణాలు ఏంటి అనే వివరాల కోసం..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. గ్రామాల సరిహద్దులు, మండలాలు, డివిజన్లు, జిల్లాల పేర్ల మార్పు అంశంపై గత కొంతకాలంగా ప్రజల నుంచి పెద్ద ఎత్తున వినతులు వస్తుండటంతో.. వీటిని పరిశీలించడానికి ప్రభుత్వం తాజాగా ఒక మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. దీనిలో ఏడుగురు మంత్రులు సభ్యులుగా ఉన్నారు. పరిపాలనా సౌలభ్యం, ప్రాంతాల మధ్య ఆర్థిక, సామాజిక సమతుల్యతను పెంచేలా జిల్లాల పునర్విభజన జరగాలని ప్రభుత్వం భావిస్తోంది. ఉపసంఘం ఏర్పాటుతో పాత డిమాండ్ మరో సారి తెర మీదకు వచ్చింది. తమ ప్రాంతాన్ని విశాఖలో విలీనం చేయాల్సిందిగా ఆ ప్రాంత జనాలు డిమాండ్ చేస్తున్నారు. ఇంతకు అది ఏ ప్రాంతం.. వారి డిమాండ్ దేని గురించంటే..

శృంగవరపుకోట నియోజకవర్గాన్ని విశాఖపట్నం జిల్లాలో కలపాలని ఆ ప్రాంత వాసులు డిమాండ్ చేస్తున్నారు. గతంలో వైసీపీ హయాంలోనే తమకు తీవ్ర అన్యాయం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైగా చంద్రబాబు నాయుడు 2024 సమయంలో శృంగవరకుకోట నియోజకవర్గాన్ని తిరిగి విశాఖలో విలీనం చేస్తామని హామీ ఇచ్చారని.. ఇప్పుడు దాన్ని నెరవేర్చాలని వారు డిమాండ్ చేస్తున్నారు. విశాఖలో కలిస్తే తమ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని శృంగవరపుకోట ప్రజలు భావిస్తున్నారు. అందుకే



ఇప్పుడు చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

గతంలో అనగా మూడు సంవత్సరాల క్రితం.. అప్పుడు అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం.. 2022లో జిల్లాలను పునర్విభజించింది. పార్లమెంట్ నియోజకవర్గాల పరిధి మేరకు కొత్త జిల్లాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీంతో శృంగవరపుకోటను విశాఖ జిల్లాలో కలుపుతారని జనాలు భావించారు. కానీ ప్రభుత్వం ఆ పని చేయలేదు. దీంతో శృంగవరపుకోట విజయనగరం జిల్లాలోనే ఉంచారు. ప్రజలు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించినా ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈక్రమంలో తాము అధికారంలోకి వస్తే శృంగవరపుకోటను విశాఖలో కలుపుతామని 2024 ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. ఇప్పుడు తాజాగా ఉపసంఘం వేయడంతో.. తమను విశాఖలో కలపాలని శృంగవరపుకోట వాసులు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం ఇక్కడ అనేక పరిశ్రమలు ఉన్నాయి. త్వరలో కొత్తవలసలో సిమెంటు పరిశ్రమ కూడా రాబోతోంది. ఇండస్ట్రియల్ పార్కులు, ఎంఎస్‌ఎంఈ పార్కులను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. పైగా కొత్తగా నిర్మిస్తున్న భోగాపురం విమానాశ్రయం కూడా దీనికి దగ్గరలోనే ఉంది. దీంతో శృంగవరపుకోటను విశాఖ జిల్లాలో కలిపితే మరింత అభివృద్ధి జరుగుతుందని ఇక్కడి ప్రజలు నమ్ముతున్నారు వాస్తవానికి కొన్నాళ్ల క్రితం వరకు అనగా విజయనగరం జిల్లా ఏర్పడక ముందు శృంగవరపుకోట.. విశాఖపట్నం జిల్లాలోనే ఉండేది. అయితే 1971లో విశాఖలోని కొన్ని ప్రాంతాలను.. అలానే శ్రీకాకుళంలోని కొన్ని ప్రాంతాలు కలిపి విజయనగరం జిల్లాగా ఏర్పాటు చేశారు. కానీ వీరికి విశాఖతోనే అనుబంధం ఎక్కువ.

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం

# తెలుగు భాషా పరిరక్షణకు వినూత్న ప్రణాళికలు

కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి




తెలుగు భాషా పరిరక్షణకు వినూత్న ప్రణాళికలు అవసరమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పి.వి.యన్. మాధవ్ అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం ప్రాంగణంలో ఆదివారం సాయంత్రం తెలుగు భాషా పరిరక్షణ : కార్యాచరణపై సదస్సును నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పి.వి.యన్. మాధవ్ మాట్లాడుతూ తెలుగు భాష పరిరక్షణ ఇంటి నుండే ఆరంభించాలని, పిల్లలను ఆ దిశగా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కవులు, రచయితలు, మేధావులు కలసి చర్చాగోష్ఠులు నిర్వహించి భాషా పరిరక్షణకు నడుం బిగించాలన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన యోగి వేమన విశ్వవిద్యాలయ కులసచివులు (ఇన్‌చార్జ్) ఆచార్య పుత్తా పద్మ మాట్లాడుతూ సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం తెలుగు భాషా అభ్యున్నతికి కేంద్రంగాఉంటూ అనేక సాహిత్య కార్యక్రమాలు, పాఠశాల విద్యార్థులకు తెలుగుకు సంబంధించిన పలు రకాల పోటీలు నిర్వహిస్తోందన్నారు. ప్రధాన వక్త, యోగి వేమన విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ప్రతి జిల్లాలో భాషా పరిరక్షణ సమితి ఏర్పాటు చేసి, వాటి నిర్వహణ బాధ్యతలను అధికార భాషా సంఘం చేపట్టాలన్నారు. ఆత్మీయ అతిథులుగా ఆదోని ఎమ్మెల్యే డా? పార్థసారథి, వైయస్సార్ కడప జిల్లా బిజెపి అధ్యక్షులు జంగిటి వెంకట సుబ్బారెడ్డి, ఆంధ్రప్రదేశ్ మార్కెట్ ఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ రెడ్డి, బిజెవైయం జాతీయ కార్యదర్శి పనతల సురేష్ పాల్గొన్నారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి సభా సమన్వయం చేశారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో సేవలందించిన వ్యక్తులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు.

# పందుల బెడదతో బెంబేలెత్తుతున్న ఎన్.గొల్లపల్లి కాలనీవాసులు

## స్థానికుల ఆందోళన%-%అధికారుల స్పందన కోసం ఎదురుచూస్తున్న గ్రామస్తులు

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి

బ్రహ్మంగారిమఠం మండలం, నాగిశెట్టిపల్లి పంచాయతీ పరిధిలోని ఎన్.గొల్లపల్లి గ్రామం ప్రస్తుతం పందుల కల్లోలానికి కేంద్రబిందువుగా మారింది. ఎన్.గొల్లపల్లె గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురికినీటి ప్రవాహం అనియంత్రితంగా సాగుతోంది. ఈ మురికి కాలువల్లో పందులు గుంపులుగా తిరుగుతూ, మురికిని ఊడ్చుతూ,కాలనీలో అసహనకర పరిస్థితులను ఏర్పరిచే విధంగా వ్యవహరిస్తున్నాయి. రాత్రివేళల్లో అరుపులతో భయానక వాతావరణంప్రతి రోజు రాత్రి వేళల్లో దాదాపు 30 నుండి 40 పందులు కలిసివచ్చి పెద్దగా అరుస్తూ పిల్లలు,మహిళలు, వృద్ధుల్లో తీవ్ర భయాందోళనకు గురిచేస్తున్నాయి. పందుల అరుపులతో గర్భిణులు,చిన్నపిల్లలు నిద్రలేక బాధపడుతున్నారు. పందులు ఇంటి దాకా వచ్చి చెత్తను చిందించడంతో పాటు,కొన్ని సందర్భాల్లో చిన్నపిల్లల వెంటపడి తిరిగిన ఉదంతాలు కూడా వెలుగు చూసినట్టు స్థానికులు తెలిపారు. చిన్నారులకు పందుల బెడద ముప్పుగా మారిందిఇదే గ్రామంలో నివసిస్తున్న ఇద్దరు చిన్నపిల్లలు ఇటీవల ఇంటి బయట ఆడుకుంటుండగా పంది ఒక్కసారిగా పరిగెత్తుతూ పిల్లల్ని వణికించిందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. తృటిలో ప్రమాదం తప్పిందని, పందులు ఏ సమయంలో ఎలా ప్రవర్తిస్తాయో అర్థం కావడం లేదని వారు అన్నారు. డ్రైనేజీ లేదు %-% శుభ్రత లేదుగ్రామంలో పక్కా










డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల చెత్త,మురుగు నీరు కాలనీలో తడిగా ఉండిపోతోంది. ఈ మురుగునీటిని ఆకర్షితులైన పందులు గుంపులుగా తరలివచ్చి కాలనీలో తిరుగుతున్నాయి. తినేందుకు ఏదైనా వస్తుందేమోనన్న ఆకలితో ఇంటి దాకా వస్తున్నాయి. దీనివల్ల అనేక మంది వృద్ధులు, పిల్లలు ఇంటి బయటకి రావాలంటే భయపడుతున్నారు. దీనివల్ల దోమల విపరీతంగా పెరిగి కాలనీలో ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. పందుల యజమానులకు తెలిపిన ఇవి మాకు జీవనాధారం మేము ఇక్కడే ఉంచుతాం అంటూ సమాధానం ఇస్తున్నారు. అధికారుల స్పందన కోసం వేచి చూస్తున్న ప్రజలుఎన్.గొల్లపల్లె గ్రామస్థులు ఇప్పటికే పంచాయతీ కార్యదర్శి,కి పలు మార్లు ఫిర్యాదులు చేసినా ప్రయోజనం లేకపోయిందని వాపోతున్నారు. తక్షణమే సంబంధిత శాఖ అధికారులు, ముఖ్యంగా పశుసంవర్ధన శాఖ అధికారులు స్పందించి ఈ పందుల బెడదను నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థను సరిచేయడంతో
పాటు,పందుల పట్టింపు
కోసం ప్రత్యేక చర్యలు
తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

గౌరవనీయ ఎంపీడీవో గారికి కాలనీవాసుల మనవి:దయచేసి మీ అధికార పరిధిలో ఉన్న ఈ సమస్యను ప్రాధాన్యతగా తీసుకొని,గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేయడమేకాకుండా పందుల బెడద నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాం. కాలనీలో చిన్నారులు,మహిళలు, వృద్ధుల భద్రత కోసం ఇది అత్యవసరం.

# తల్లిదండ్రుల ఒడిలో కూర్చొని కమ్మని లాలి పాటలు వింటూ, బడిలో గురువుల వద్ద పలకపై ఓనమాలు దిద్దాల్సిన చేతులు..

మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి



నేడు మైదుకూరు మున్సిపాలిటీ వినాయకనగర్లో చిన్నారులు చెత్త వేరుకుంటున్నారు. .మోయలేని బరువు చిన్ని భూజాలపై మోస్తు కనిపించారు. .తండ్రి పాత సామాన్ల పని అమ్మకు ఆరోగ్య పరిస్థితి బాగాలేక లెక్క కోసం చెత్త ఎరుకుంటున్నాం అంటున్న చిన్నారులు. .స్వాతంత్ర్యం వచ్చి ఎన్ని దశాబ్దాలు అయినా కొన్ని కుటుంబాల ఆర్థిక స్థితి గతులు మారటం లేదనేందుకు ఉదాహరణ ఈ చిత్రాలు. .చెత్త ఏరిపించడం, యాచించడం, తదితర పనులు చేస్తూ నేటికీ అనేక మంది కనిపిస్తుంటారు. .వాటి వల్ల తాత్కాలిక ఉపాధి పొందిన పిల్లల భవిష్యత్తు ప్రశ్నర్థకం గా మరే అవకాశం ఉంది. .ప్రభుత్వాలు ఎన్ని వసతులు కల్పించిన, ఉచిత విద్య అందించిన అమ్మ ఒడి ద్వారా డబ్బులు ఇచ్చిన నేటికీ కొందరు తల్లితండ్రులకు అవగాహన రావడంలేదు ..మురికి వాడల్లో నిరుపేదల నివాసలల్లో ప్రభుత్వం అవగాహన కార్యక్రమలు చేపట్టి తల్లి తండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వివరిస్తే కొంతవరకు అయినా మార్పు వచ్చే అవకాశం ఉంది.

# పిజిఆర్ఎస్ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

రాయచోటి, జూలై 28 :(ఉదయం ప్రతినిధి)



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలను నిర్లక్ష్యం చూపకుండా వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ప్రజా సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి అత్యంత ప్రాధాన్యతతో జవాబుదారితనంతో పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి అందిన ఫిర్యాదులపై కూడా ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత కాలవ్యవధిలోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంపై సీఎంఓ కార్యాలయం నేరుగా పర్యవేక్షిస్తున్న నేపథ్యంలో ఏమాత్రం అశ్రద్ధ చేయకుండా సమస్యలనుపరిష్కరించాలన్నారు. ప్రతి సమస్యకు సంబంధించిన పరిష్కారంతోపాటు ప్రజల నుంచి సేకరించిన ఫీడ్ బ్యాక్ ను కూడా ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తోందని. ఈ విషయాన్ని గుర్తెరిగి అధికారులందరూ ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించే దిశలో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే బియాండ్ ఎస్ఎల్ఏ ఉన్న దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులురాయచోటి మండలము, మాధవరం గ్రామపంచాయతీ పరిధిలోని రెడ్డివారిపల్లిలో చెందిన జె.తిమ్మారెడ్డి, భార్య రమాదేవి అయినా మేము వ్యవసాయము వలన జీవనము చేయుచున్నాము. మాకు జె.గరుడా రెడ్డి అను 11 సంవత్సరముల వయస్సు గల కుమారుడు వున్నాడు. అతను పుట్టుకుతోనే బుద్ధి మాంద్యుడు మరియు వికలాంగుడు లేవలేదు,నడవలేదు, ప్రస్తుతము అతనికి ప్రభుత్వము నుండి రూ. 6000/- ఇవ్వడం జరుగుతున్నదని, సదరన్ సర్టిఫికెట్టు కూడా డాక్టరు గారు 100% వికలాంగ సర్టిఫికెట్టు ఇచ్చారని కావున తమరు మా కుమారుడు గరుడా రెడ్డికి రూ. 6000/-ల పించను నుండి రూ. 15,000/-లు పించను మంజూరు చేయవలసిందిగా కోరుతూ కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు. కలకడ మండలం కదిరాయ చెరువు గ్రామపంచాయతీ పరిధిలోని ముందర పల్లి కాపురం ఉంటున్న గువ్వా రమణగువ్వా వెంకటప్ప డిసెంబర్ 2023 లో నా పొలంలో బోరు వేసుకున్నానని, జనవరి నెలలో జిల్లా కలెక్టర్ గారికి ట్రాన్స్ఫార్మర్ కొరకు అర్జీ ఇవ్వడం జరిగిందని తమరు మంజూరు చేయడం కూడా జరిగిందని, కానీ ఇంతవరకు విద్యుత్ శాఖ అధికారులు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయలేదని తొందరగా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు. పెనగలూరు మండలం, తరుణంపల్లి హరిజనవాడకు చెందిన మిద్దెల ప్రణీత్ %ం /శీ% లేట్ మిద్దెల శివకుమార్ ఎస్సీ కులమునకు చెందిన వాడినని నాకు రైల్వే కోడూరు, సంజీవపురం లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీ.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు ఏడవ తరగతి సీటు కొరకు ప్రవేశ పరీక్షలు రాశానని, కౌన్సిలింగ్ హాజరయ్యానని కానీ అడ్మిషన్ రాలేదని కావున తమరు .ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో అడ్మిషన్ మంజూరు చేయవలసిందిగా కోరుతూ కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డి ఆర్ఓ మధుసూదన్ రావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, ఏడి సర్వేయర్ భరత్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. జన్మతః కుడి చేయి లేకుండా జన్మించిన జవహర్ నవోదయ విద్యాలయ సమితి, మదనపల్లి ఇంటర్మీడియట్ విద్యార్థిని కుమారి హెచ్. శివాని, పారా అథ్లెటిక్ క్రీడాకారిణికి కృత్రిమ కుడి చెయ్యి అమర్చినట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అభినందనీయమైన మానవీయమైన చర్యకు శ్రీకారం చుట్టారు. జన్మతః కుడి చేయి లేకుండా జన్మించిన జవహర్ నవోదయ విద్యాలయ సమితి, మదనపల్లి ఇంటర్మీడియట్ విద్యార్థిని కుమారి హెచ్. శివాని పారా అథ్లెటిక్ క్రీడాకారిణికి కృత్రిమ కుడి చెయ్యి అమరిక ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. ఈమె దివ్యాంగుల కేటగిరీ పోటీలలో షాట్‌పుట్ మరియు జావెలిన్ త్రోలలో జాతీయ స్థాయి పారా అథ్లెట్ గా, థాయిలాండ్, బెంగళూరు, గుజరాత్ వంటి దేశీయ-అంతర్జాతీయ వేదికలపై పోటీపడి మూడు బంగారు పతకాలు సాధించి గర్వించదగిన క్రీడాకారిణి హెచ్. శివాని అన్నారు. ప్రతి ప్రతిభావంతుడికి అవసరమైన వనరులు అందించడం మన బాధ్యతని కలెక్టర్ తెలిపారు. శివాని చదువులో, క్రీడలలో మరింత ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. గతంలో కుమారి హెచ్. శివాని "కృత్రిమ చేయి" ఏర్పాటు కొరకు జిల్లా కలెక్టర్ గారిని అభ్యర్థించగా, కలెక్టర్ గారు వెంటనే స్పందించి రూ. 21,000 మంజూరు చేయగా, డిస్ట్రిక్ట్ డిసెబిలిటి రిహాబిలిటేషన్ సెంటర్ (డీడీఆర్సీ), కడప మరియు దాని అమలు సంస్థ దర్శిని హ్యాండిక్యాప్డ్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా రూ. 39,000 తో అదనపు సహకారం అందించారన్నారు. కృత్రిమ చేయి అందించే ప్రక్రియను విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సమర్థవంతంగా పూర్తి చేసిందని కలెక్టర్ తెలిపారు. కుమారి శివాని మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గారి దాతృత్వంతో చేసిన ఈ సహాయం వల్ల నా చదువు, క్రీడా జీవితాన్ని సమన్వయం చేసుకొని మరింత మెరుగ్గా రాణించడానికి వీలవుతుందని తెలియచేస్తూ, అడిగిన వెంటనే స్పందించి మరిచిపోలేని సహాయం అందించిన జిల్లా కలెక్టర్ గారికి, అధికారులకు, సంస్థలకు తన మనస్ఫూర్వకమైన కృతజ్ఞతలు తెలియచేశారు. లిరాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సవరించిన రెవెన్యూ మ్యాన్యువల్ పుస్తకాలను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మరియు మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ లతో కలిసి ఆవిష్కరించారుసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సవరించబడిన 14 రెవెన్యూ మ్యాన్యువల్ లు (అసైన్మెంట్ భూములు, చుక్కల భూములు, పెన్షన్ రూల్స్ తదితర అంశాలు) సిబ్బందికి అందుబాటులో ఉన్నాయని వీటిని రెవెన్యూ శాఖ అధికారులు మరియు సిబ్బంది పరిపాలనలో వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డిఓ శ్రీనివాస్, అన్నమయ్య జిల్లాలోని తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు

# గ్రీన్ ఎనర్జీ డేటా సెంటర్ల ఏర్పాటుకు సహకరించండి

కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి



లి గ్రీన్ ఎనర్జీ రంగంలో ఆంధ్రప్రదేశ్ భారీ ప్రాజెక్టులను చేపట్టిందని ఇందులో సింగపూర్ నుంచి మరింత సహకారాన్ని ఆశిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సింగపూర్ లో రెండో రోజు పర్యటనలో భాగంగా ఆ దేశ వాణిజ్య పరిశ్రమల శాఖలోని మానవ వనరులు, శాస్త్ర సాంకేతిక విభాగం మంత్రి టాన్ సీ లాంగ్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, అధికారుల బృందం భేటీ అయ్యింది. అలాగే గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్ మిషన్ కారిడార్లు, పోర్టులు తదితర రంగాల్లో సింగపూర్ కంపెనీలు భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి కోరారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు సంబంధించిన అంశంలోనూ సింగపూర్ భాగస్వామ్యం అవసరమని సీఎం చంద్రబాబు అన్నారు. లాజిస్టిక్ రంగంలో సింగపూర్ బలంగా ఉందని.. ప్రస్తుతం ఏపీలోనూ పోర్టుల నిర్మాణం వేగంగా జరుగుతోందని సింగపూర్ మంత్రికి సీఎం చంద్రబాబు వివరించారు. పోర్టులు, లాజిస్టిక్స్ రంగంలో ఉత్తమ విధానాలను అనుసరించటంలో సింగపూర్ ఏపీకి సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. మానవ వనరులు, సైన్స్ అండ్ టెక్నాలజీ, ట్రేడ్ రంగాల్లో సింగపూర్ భాగస్వామ్యం అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. మరోవైపు గత ప్రభుత్వం హయాంలో సింగపూర్ కంపెనీలు ఎదుర్కొన్న ఇబ్బందులు, వాటిని పరిష్కరించే అంశంపై సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ తో సీఎం చర్చించారు. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా రికార్డులు సరి చేసేందుకే సింగపూర్ వచ్చానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సింగపూర్ పై ఉన్న అభిమానంతో గతంలో హైదరాబాద్ లో సింగపూర్ టౌన్ షిప్ నిర్మించామని చంద్రబాబు గుర్తు చేశారు. సింగపూర్ ను చూసే గతంలో హైదరాబాద్ లో రాత్రిపూట రోడ్లను శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. మరోవైపు ఏపీలో నవంబరు నెలలో జరిగే భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ను సీఎం ఆహ్వానించారు. గృహ నిర్మాణం, సబ్ సీ కేబుల్ రంగాల్లో కలిసి పని చేసేందుకు సింగపూర్ ఆసక్తిఆంధ్రప్రదేశ్ లో గృహ నిర్మాణం, సబ్ సీ కేబుల్ రంగంలో ఏపీతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ రంగంలో సింగపూర్- ఏపీ కలిసి పని చేస్తామని వెల్లడించారు. గ్రీన్ ఎనర్జీ, గృహనిర్మాణం లాంటి అంశాల్లో ప్రపంచ బ్యాంకుతో కలిసి పని చేస్తున్నామని సింగపూర్ మంత్రి ఏపీ సీఎంకు వివరించారు. గతంలో హైదరాబాద్ వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిశానని సింగపూర్ మంత్రి నాటి సంగతులను గుర్తు చేసుకున్నారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, నారాయణ, టీజీ భరత్ సహా ఏపీ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# సోషియల్ మీడియా మాజీ కన్వీనర్ ఇంట కడప ఎంపి,మాజీ ఎమ్మెల్యే

**కార్యకర్తల సంతోషానికి వైఎస్, శెట్టిపల్లె కుటుంబ సభ్యులు ప్రాధాన్యత ఇస్తారనేదానికి ఇది ఒక నిదర్శనం.**

మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి




మైదుకూరు నియోజకవర్గ వై.యస్.ఆర్.సిపి సోషల్ మీడియా కన్వీనర్ గూడూరు మహమ్మద్ దస్తగిరి ఇంటికి కడప ఎంపీ వై.యస్.అవినాష్ రెడ్డి గారు, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి గారు,జడ్పీ చైర్మన్ ముత్యాల రామగోవింద రెడ్డి గారు వచ్చారు..బిచాపాడు మండలంలోని కుచ్చుపాప గ్రామం లోని దస్తగిరి ఇంటికి ఎంపీ,మాజీ ఎమ్మెల్యే గారు వచ్చి వారి కుటుంబ సభ్యులతో కొంత సమయం గడిపారు. ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్.సిపి రాష్ట్ర కార్యదర్శిలు,మాజీ ప్రభుత్వ సలహాదారు లు,మాజీ ఎంపీపీ లు,జడ్పీటీసీ లు,సర్పంచ్ లు ,ఎంపీటీసీ లు,స్థానిక వై.యస్.ఆర్.సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్ కొండాపూర్ రేవ్ పార్టీ కేసులో ట్విస్ట్

## "ఎంపీ" స్టిక్కర్ వాహనం ఎవరిది?

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్






హైదరాబాద్‌లోని కొండాపూర్ రేవ్ పార్టీ కేసులో ట్విస్ట్ వెలుగు చూసింది. నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న కారుపై ఎంపీ స్టిక్కర్ దర్శనమిచ్చింది.

దీంతో పోలీసులు అవాక్కయ్యారు. నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న కారుపై "ఎంపీ" స్టిక్కర్ కనిపించడం, పలు అనుమానాలకు తావిస్తోంది. ఇక, రేవ్ పార్టీ నిర్వహించిన అశోక్ నాయుడును ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ రేవ్ పార్టీలో ముఖ్యమైన వ్యక్తిగా అశోక్ ఉన్నారు. వివరాల ప్రకారం.. ఆదివారం కొండాపూర్ ఎస్ వి,సర్వీస్ అపార్ట్‌మెంట్‌లో రేవ్ పార్టీ నిర్వహిస్తుండగా పోలీసులు దాడి చేసి 11 మందిని అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి భారీగా గంజాయి, డ్రగ్స్‌ని స్వాధీనం చేసుకున్నారు. పార్టీలో పాల్గొన్న వారు ఏపీకి చెందిన వారిగా గుర్తించారు. విజయవాడకు చెందిన నాయుడు అలియాస్ వాసు, శివంనాయుడు కొంతమంది అమ్మాయిలను తీసుకొచ్చి, యువకులతో ఎంజాయ్ చేయిస్తున్నారు. వీరిని ఎస్టీఎఫ్ బీ టీమ్ పట్టుకుంది. ఆ తర్వాత శేరిలింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించినట్టు సీఐ సంధ్య తెలిపారు. వీరి వద్ద నుంచి 2 కేజీల గంజాయి, 50 ఓజీ కుష్ గంజాయి, 11.57 గ్రాముల మ్యాజిక్ ముష్రూమ్, డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆరు కార్లు, 11 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని తొమ్మిది మందిని అరెస్ట్ చేశారు.

అయితే, వీకెండ్ సందర్భంగా రేవ్ పార్టీని నిర్వహించింది అశోక్ నాయుడు అని పోలీసులు తేల్చారు. రేవ్ పార్టీ సందర్భంగా రెండు కార్లను సీజ్ చేసిన పోలీసులు.. అందులో ఒక ఫార్చ్యూనర్ కారుకు లోక్‌సభ ఎంపీ స్టిక్కర్ ఉండటం ఇప్పుడు చర్చనీయాంశమైంది.

ఆ కారులో ఎవరు వచ్చారు? ఆ ఎంపీ పేరేంటి? ఆయనే వచ్చారా లేక ఆ కారులో ఆయన బంధువులెవరైనా వచ్చారా? అన్న అంశాలపై పోలీసులు దర్యాప్తు చేశారు. అశోక్ నాయుడికి రాజకీయ నేతలతో ఉన్న సంబంధాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి

**ఉదయం న్యూస్ వనపర్తి**



తేదీ28-7-2025
వనపర్తి జిల్లా న్యూస్..
ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టండి పెండింగ్ లేకుండా చూసుకోవాలి.జిల్లా అధికారులను ఆదేశించిన వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి....
వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు.( నేడే సోమవారం) కలెక్టరేట్ సమావేశ మందిరంలో వనపర్తి జిల్లా కలెక్టర్ సురభి ప్రసంగిస్తూ ప్రజావాణి సమస్యలపై ఏప్పటికప్పుడు స్పందిస్తూ ఫిర్యాదు దారులకు తగిన సమాచారం అందించాల్సిన అధికారులపై ఉందని అన్నారు. హైదరాబాద్ భాగ్యనగరం ప్రజా భవన్ నుండి వచ్చే ఫిర్యాదులను. మంత్రి ద్వారా వచ్చే ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులను ప్రతి సోమవారం ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.( నేడే సోమవారం) ప్రధానికి వచ్చిన ఫిర్యాదులు మొత్తం 70 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించెందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు....

# కేసీఆర్ నుంచి కేటీఆర్ నేర్చుకుంది అదేనా?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



కేటీఆర్ సీఎం రమేష్ వివాదంలో బీఆర్ఎస్ పార్టీ కార్నర్ అవుతోంది బీజేపీలో విలీనానికి ప్రయత్నించి విఫలమయ్యారని ప్రజలకు ఓ క్లారిటీ వచ్చింది. బీఆర్ఎస్, బీజేపీ విలీనంపై చాలా సార్లు వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. ఎన్నికల ప్రచారంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా.. కేసీఆర్ కలిసి పనిచేసేందుకు సిద్ధమని వచ్చారని కానీ తాము అంగీకరించలేదని అన్నారు. ఆ తర్వాత విలీనానికి ప్రయత్నించారని..తన ద్వారానే ప్రయత్నించారని సీఎం రమేష్ ప్రకటించారు. ఆయన ఇలా ఎందుకు ప్రకటించాల్సి వచ్చిందంటే, కేటీఆర్ తొందరపాటు వల్ల బురద చల్లేయాలని అనుకోవడం వల్ల,
సీఎం రమేష్ చెప్పిన మాటలు అబద్దాలని కేటీఆర్ ఖండించరా?
సీఎం రమేష్ చేసిన వ్యాఖ్యలు చెప్పిన విషయాలు చిన్నవి కాదు. సంచలనాత్మకమైనవి. బీఆర్ఎస్ పార్టీ ఉనికిని ప్రశ్నార్థకం చేసేవి. నిజం కాదు అని చెబితే తాను సాక్ష్యాలు బయట పెడతానని సీఎం రమేష్ అంటున్నారు. సీఎం రమేశ్ వెలమ సామాజికవర్గానికి చెందిన నేత. ఆయన తమ వర్గమే కాబట్టి మేలు చేస్తాడని కేటీఆర్ వెళ్లారు. వారి కోరిక మేరకు చేసే ప్రయత్నం చేశారు. కానీ ఇప్పుడు ఆయన పైనే నిందలేస్తున్నారు. సాయం చేయాలని ప్రయత్నించిన తనపై బురద చల్లితే,ఒకే సామాజికవర్గం అని సీఎం రమేష్ తుడుచుకుని వెళ్లరుగా. అన్నీ బయట పెట్టారు. రాజకీయాల్లో ఉన్నప్పుడు కొంత నైతికత ఉండాలి. కానీ కేటీఆర్ అలాంటిదేమీ పాటించక పోవడంతో సీఎం రమేష్ తన రాజకీయం ప్రారంభించారు.
కమ్మ, రెడ్లపై కేటీఆర్ వ్యాఖ్యలు చేయలేదని చెప్పుకోగలరా?
కమ్మ వర్గ నేతల్ని కేటీఆర్ దారుణంగా తిట్టారని సీఎం రమేష్ చెప్పారు. తుమ్మల అంశంలో ఆయన స్పందించారు. ఇప్పుడు కమ్మ వర్గంపై తాను ఆ మాటలు అనలేదని కేటీఆర్ వివరణ ఇచ్చుకోలగరా? ఇవ్వకపోతే ఆయన పార్టీలో కమ్మ నేతలు మనస్ఫూర్తిగా ఉండగలరా, ఇదే పరిస్థితి రెడ్డి సామాజికవర్గ నేతలకూ ఉంది. కాంగ్రెస్ గెలిచాక రెడ్లు అంతా రేవంత్ వైపు వెళ్లిపోయారని చెప్పుకున్నారు. మరి ఇప్పుడు బీఆర్ఎస్ లో ఉన్న రెడ్డి నేతలు మనస్ఫూర్తిగా ఉండగలరా? సీఎం రమేష్ తో కేటీఆర్ మాట్లాడిన మాటల్ని ఆయన బయట పెట్టడం వల్ల, బీఆర్ఎస్ కు జరిగే నష్టాన్ని అంచనా వేయడం కష్టం ఇదంతా కేటీఆర్ తొందరపాటు వల్లే జరిగింది.
కేసీఆర్ నుంచి కేటీఆర్ నేర్చుకున్నదేంటి?
కేసీఆర్ నుంచి కేటీఆర్ ఏం నేర్చుకున్నారని జరుగుతున్న పరిణామాలను బట్టి చూస్తే సామాన్యుడికి కూడా సందేహం వస్తుంది. కేసీఆర్ రాజకీయాలను రాజకీయంగా చేసేవారు. కానీ కేసీఆర్ తిట్టేవారు కాబట్టి తాను తిడితే సరిపోతుందని కేటీఆర్ అనుకుంటున్నారు. ఇతర పార్టీల నేతల వద్ద ఇష్టం
వచ్చినట్లుగా అభిప్రాయాలను వ్యక్తం చేయడం రాజకీయ నేతలకు ఆత్మహత్యా సదృశం లాంటిది. పైగా ఆ నేతల్ని టార్గెట్ చేయాలనుకున్నప్పుడు గతంలో జరిగిన పరిణామాల్ని గుర్తు పెట్టుకోవాలి. కేటీఆర్ నాయకత్వ లోపాలు, వ్యూహం లేని తప్పిదాల వల్ల భారత బిఆర్ఎస్ రాష్ట్ర సమితి పరువు రోజు రోజుకు మసక బారిపోతోంది. కవిత చెప్పినట్లుగా బీఆర్ఎస్ పార్టీకి కొత్త నాయకత్వం కావాల్సిందేనేమో.

## రాష్ట్రాభివృద్ధిలో తెలుగువారంతా భాగస్వాములు కావాలి!!

తెలుగు డయాస్పోరా వాలంటీర్లతో మంత్రి నారా లోకేష్



**అమరావతి, ఉదయం న్యూస్**

సింగపూర్ గత అయిదేళ్ల విధ్వంస పాలన చూశాక రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు విదేశాల్లో ఉన్న తెలుగువారంతా స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు.అందుకే ఏ దేశం వెళ్లినా ముఖ్యమంత్రి, నేను తొలుత తెలుగువాళ్లను కలవాలని నిర్ణయించుకున్నామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. తెలుగు డయాస్పోరా సమావేశాన్ని విజయవంతం చేసిన వాలంటీర్లతో లోకేష్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ. సింగపూర్ అభివృద్ధి చెందిన తీరును మనమంతా స్ఫూర్తిగా తీసుకోవాలి. ఇక్కడ ఉన్న తెలుగు వారంతా రాష్ట్రాభివృద్ధి లో భాగస్వాములు కావాలి. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడానికి కృషి చేయాలి. డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటు కావడం వల్ల రాష్ట్రం ఊపిరి తీసుకుంటోంది. ప్రధాని మోడీజీ త్వరలోనే సింగపూర్ లో పర్యటిస్తారు. ఆ పర్యటనలో పెద్ద ఎత్తున తెలుగువారు పాల్గొని విజయవంతం చేయండి. రాష్ట్రానికి సహకరిస్తున్న ప్రధానికి కృతజ్ఞతలు తెలపాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు. తెలుగు డయాస్పోరా సమావేశాన్ని విజయవంతం చేసిన వాలంటీర్లను అభినందించిన లోకేష్ వారితో ఫోటోలు దిగారు.

# పక్కదారి పడుతున్న చౌక బియ్యం - బస్తాల కొద్ది అక్రమాలు

**అధికారుల అండతో పేదల బియ్యం స్మగ్లర్ల పరం**

**అక్రమ దారులతో అధికారుల కుమ్మక్కు**

**అక్రమ దారులు ఇచ్చే ముడుపులతో అధికారుల ఖుషి**

**నేరుగా రైసు**

**మిల్లులకు చేరుతున్న చౌక బియ్యం - అక్కడే పాలిష్**

**నాయకులకు సన్మానాలు సత్కారాలు చేస్తున్న స్మగ్లర్లు**




**బద్వేలు ఉదయం ప్రతినిధి**

ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తున్న చౌక బియ్యం అధికారుల అండతో పెద్ద మొత్తంలో నల్ల బజారుకు తరలిపోతుంది బద్వేల్ కేంద్రంగా ప్రతినెల టన్నులకొద్ది చౌక బియ్యం తమిళనాడు కర్ణాటక రాష్ట్రాలకు తరలిస్తున్నారు ఇది చాలాకాలంగా జరుగుతున్న విషయం ఇది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం అక్రమంగా బియ్యం తరలిస్తున్న వారు తమకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు అధికారపక్షం ప్రతిపక్షం నేతలకు పండుగ రోజుల్లో సన్మానాలు
సత్కారాలు చేసి వారు మెప్పు పొందుతుంటారు ఇది కూడా అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం తాజాగా రెండు రోజుల క్రితం జరిగిన ఉగాది రంజాన్ పండుగ రోజుల్లో నాయకులకు సన్మానం సత్కారాలు జరిపిన సందర్భాలు ఉన్నాయి చౌక బియ్యాన్ని పక్క రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు ప్రతినెల చౌక బియ్యం తరలించడం వల్ల అన్ని ఖర్చులు పోను కోటి రూపాయలు వరకు ఒక్కో అక్రమ దారునికి మిగులుతుందని విశ్వసనీయ సమాచారం సంబంధిత అధికారులకు అన్ని తెలిసి కూడా కనీసం నామమాత్రం చర్యలు తీసుకోవడం లేదు
చౌక బియ్యం తరలించే వారు ఇచ్చే ముడుపులు కారణమని సమాచారం బద్వేలు కేంద్రంగా ప్రతి వార్డులో ఇంటికి వెళ్లి చౌక బియ్యాన్ని సేకరిస్తున్నారు కిలో 20 రూపాయలు ప్రకారం తీసుకుంటున్నారు చౌక బియ్యం తరలిస్తున్న వారు ఎవరు అనే విషయం ప్రత్యేకంగా చెప్పన అవసరం లేదు ఏ సమయంలో చౌక బియ్యాన్ని ఎక్కడికి తరలిస్తున్నారు తరలిస్తున్న వెహికల్ నెంబర్ తో సహా అధికారులకు బాగా తెలుసు అయినప్పటికీ వారు ఏమి తెలియనట్లుగానే వ్యవహరిస్తారు రేషన్ బియ్యం ఎక్కడ పట్టుబడిన దాని మూలాలు బద్వేల్ లో ఉన్నాయంటే ప్రతినెల ఏ స్థాయిలో అక్రమ రవాణా జరుగుతుందో చెప్పకనే తెలిసిపోతుంది బద్వేలు గోదాం నుంచి చౌక డిపోలకు రేషన్ బియ్యం చేరుతాయి ప్రతి నెల వచ్చే ఈ రేషన్ బియ్యం కొన్నిసార్లు డిపోలకు చేరకముందే నేరుగా గోదాం నుంచి స్టగ్లర్ల ప్రవేట్ గోడౌన్లకు చేరుతుంటాయి ఇది కూడా సంబంధిత అధికారులకు బాగా తెలుసు అయినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోరు సమయం లేనప్పుడు రేషన్ బియ్యాన్ని కొద్దిరోజులపాటు నిలువ ఉంచేందుకు స్మగ్లర్లు బద్వేలు కేంద్రంగా
దాదాపు 10 వరకు ప్రైవేట్ గోదాములు ఏర్పాటు చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం స్మగ్లర్ల నెట్వర్కు ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు రేషన్ బియ్యం నిల్వ ఉంచే ప్రైవేటు గోడౌన్లు గురించి సంబంధిత అధికారులకు తెలియదా ?
అంటే ఎంతో బాగా తెలుసు కానీ ఏమాత్రం చర్యలు తీసుకోరు గతంలో బద్వేలు గోదాము లో పనిచేసిన ఒక అధికారి నేరుగా ఒక స్మగ్లర్ ఏర్పాటుచేసిన వాహనంలో రేషన్ బియ్యాన్ని
లోడ్ చేస్తూ ఉన్నత అధికారులకు పట్టుపడ్డాడు ఆ తర్వాత స్మగ్లర్లే పై అధికారులతో మాట్లాడి వారు అడిగిన ముడుపులిచ్చి తిరిగి అదే అధికారిని బద్వేలు గోదాంకు తెచ్చుకున్నారు గోదాంలో పనిచేస్తున్న కొందరు ప్రైవేట్ వ్యక్తుల ద్వారా ఈ వ్యవహారం నడుస్తున్నట్లు సమాచారం
ఇటీవల జరిగిన ఎన్నికల సమయంలో పెద్ద ఎత్తున రేషన్ బియ్యం ఇతర నిత్యవసర వస్తువులు నల్ల బజారుకు ప్రైవేటు వ్యక్తుల సాయంతో తరలించారు ఈ విషయంపై అధికారులకు లికిత పూర్వక ఫిర్యాదులు వచ్చినప్పటికీ తాము ఎన్నికల నిర్వాహనకు వచ్చిన అధికారులమని చెప్పి ఫిర్యాదులు పక్కన పెట్టారు అధికారులు పట్టించుకోకపోవడంతో ఆ ఫిర్యాదులు అడ్డుపెట్టుకొని కొందరు రెవెన్యూ సిబ్బంది స్మగ్లర్లను తమదైన పద్ధతిలో బెదిరించి బాగానే వారి నుంచి ముడుపులు దండుకున్నారు ఈ విషయం ఇప్పటికీ చర్చగానే ఉంది ఇంకో విషయం ఏమంటే సగ్లర్లు అన్ని రాజకీయ పార్టీల నాయకులతో మంచి సంబంధాలు కలిగి ఉంటారు పండుగల సమయంలో వారికి సన్మానాలు సత్కారాలు చేస్తూ ఉంటారు ఎక్కువ శాతం రేషన్ బియ్యాన్ని పక్క రాష్ట్రాలకు రవాణా చేస్తుండగా మిగిలిన బియ్యాన్ని ముందుగానే ఒప్పందం చేసుకున్న రైస్ మిల్లులకు
తరలించి అక్కడ పాలిష్ పట్టించి బహిరంగ మార్కెట్లో విక్రయిస్తుంటారు గతంలో బద్వేలు పట్టణంలో అధికారులు రెండు మూడు రైస్ మిల్లులో పాలిష్ పట్టిన రేషన్ బియ్యం పట్టుకున్న సందర్భాలు లేకపోలేదు ఇవి కేవలం నామమాత్రం చర్యలే ప్రతినెల 300 నుంచి 350 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్మగ్లర్ల పరం అవుతుందంటే వారి నెట్వర్క్ ఏ స్థాయిలో ఉందో తెలిసిపోతుంది వారి అక్రమ సంపాదన కూడా కంప్యూటర్ లెక్కలు కూడా అందవని చెప్పాలి.

## స్థానిక సంస్థల ఎన్నికలు ఏర్పాట్ల ప్రక్రియ వేగవంతం!!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలు ఏర్పాట్ల ప్రక్రియ వేగవంతం తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం, రాజకీయ పార్టీలు సన్నద్ధమవుతు ండటంతో ఈసీ ఏర్పాట్ల ప్రక్రియను వేగవంతం చేసింది. ఓటర్ల తుది జాబితా తయారీపై దృష్టి సారించింది. పంచాయతీ ఎన్నికల కోసం కొత్త ఓటర్ల జాబితాను రూపొందిస్తున్నారు. ఈసీ ఆదేశాల మేరకు గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని వార్డుల వారీగా ఓటర్ల జాబితాను అధికారులు తయారు చేస్తున్నారు. అటు రాష్ట్రంలో స్థానిక ఎన్నికలను 2 దశల్లో నిర్వహించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఈసీకి ప్రతిపాదించింది.

## బాధిత కుటుంబానికి LOC అందజేసిన ఎమ్మెల్యే



**ఉదయం న్యూస్ వనపర్తి**

అనారోగ్యాన్ని గురై మెరువైన వైద్యం చేయించుకునేందుకు కుటుంబ ఆర్థిక పరిస్థితులు సరిగా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చేయూతనందించారురూ.1,50,000 విలువగల %LOC% నీ మంజూరు చేయించి వారి కుటుంబానికి అండగా నిలబడ్డాడువనపర్తి మండలం కడుకుంట గ్రామానికి చెందిన గౌడుగు వెంకటయ్య %ం/శీ% గౌడుగు బక్కన్న గత కొంతకాలంగా అనారోగ్యానికి గురయ్యారూమెరుగైన వైద్యం అందించేందుకు తమకు సహాయ సహకారాలు అందించాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ని కోరగా అందుకు స్పందించినాయన ప్రభుత్వ పరంగా 1,50,000 %LOC% నీ మంజూరు చేయించారులిఈ క్రమంలో మంజూరైన %ూజ% నీ సోమవారం హైదరాబాదులోని మాదాపూర్ లో గల కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు

# ఫుడ్ పాయిజన్

**ఉదయం న్యూస్ వనపర్తి**



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఉయ్యాలవాడ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల కళాశాలలో ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు తీవ్ర అ స్వస్థతకు గురికావడం కళాశాల సిబ్బంది నిర్లక్ష్యం పై మండిపాటులి....
బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి.....
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఉయ్యాలవాడలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల కళాశాలలో ఆహారం వి టించి విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురి కావడం పట్ల బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి గురుకుల కళాశాల సిబ్బందిపై తీవ్రంగా మండిపడ్డారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి గతంలో ఎన్నో ఫుడ్ పాయిజన్లు అయినాయని, దాని తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ఒక రోజు వెనుకబడిన సంక్షేమ గురుకుల హాస్టల్స్ మరియు సాంఘిక సంక్షేమ హాస్టల్స్ ను సందర్శించాలని రాష్ట్రవ్యాప్తంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ హాస్టల్ లను సందర్శించి అక్కడ మెనూ ప్రకారంగా భోజనం పెడుతున్నారా లేదా అని విసిట్ చేసి అనంతరం వారి ఆర్థిక స్థితిగతులను తెలుసుకొని మెను మరియు మెనూతో పాటు బడ్జెట్ పెంచడం జరిగింది. ఆ క్రమంలోనే ప్రతిపక్ష నాయకులు మరియు పార్టీ అనుసంధాన విద్యార్థి సంఘాలు మరియు ప్రజా సంఘాల విద్యార్థి నాయకులు హాస్టల్స్ ను సందర్శిస్తే కేసులు పెడతామని బెదిరించడం జరిగింది అని అన్నారు. ఆ విధంగా హాస్టల్స్ ను సందర్శించడం విద్యార్థి సంఘం నాయకులు వదిలి వేయడం వల్లనే ఈ ప్రభుత్వంలో ఇలాంటి సంఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు. ఇప్పటినుండి బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో అన్ని సంక్షేమ హాస్టల్స్ సందర్శిస్తామని ఎలాంటి కేసులు పెట్టినప్పటికీ భయపడబోమని బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి హెచ్చరించారు.

# కరీంనగర్ త్రీ టౌన్ కిసాన్ నగర్‌లో

కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ 71 వాహనాలు స్వాధీనం?

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కిసాన్ నగర్‌లో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో పలు అంశాలపై తనిఖీలు కొనసాగినవన్నారు. పాత నేరస్థులు అద్దెకు ఇల్లు తీసుకుని నివసిస్తున్నారా అని ఆరాదీశారు. సరైన ధృవపత్రాలు లేని 71 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటిలో 64 బైకులు, 5 ఆటోలు, ఒక ట్రాలీ ఆటో, ఒక కారు ఉన్నాయి.
ఈ సందర్భంగా పోలీస్ అధికారులు స్థానిక ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.
సైబర్ నేరాలపై అవగాహన:
సైబర్ నేరాలు జరుగుతున్న తీరును వివరించి, సైబర్ నేరానికి గురైనట్లయితే వెంటనే స్పందించి, నేరం జరిగిన గంట లోపల 1930 నంబర్‌కు ఫోన్ చేయడం ద్వారా తస్కరించబడిన సొమ్మును ఫ్రీజ్ చేసి తిరిగి పొందవచ్చని తెలిపారు.
మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై హెచ్చరిక:
మాదక ద్రవ్యాలను దుర్వినియోగం చేయడం, వాటిని అక్రమంగా రవాణా చేయడం, అమ్మకం, వినియోగించడం చట్ట ప్రకారం నేరం అని పోలీసులు స్పష్టం చేశారు. అంతేకాకుండా, వాటి వలన కలిగే దుష్పరిణామాలపై స్థానికులకు అవగాహన కల్పించారు.
అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు:
చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని కమీషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘాతం కల్పించే వ్యక్తులపై సమాచారం అందించాలని ప్రజలను కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఏదైనా సమాచారం ఉంటే డయల్ 100 ద్వారా లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.
ఈ ఆపరేషన్ ద్వారా కిసాన్ నగర్‌లో శాంతి భద్రతలను పటిష్టం చేయడమే కాకుండా ప్రజలలో నేరాల పట్ల అవగాహన కల్పించినట్లు పోలీసులు తెలిపారు.

# జగన్ అరెస్ట్ అంత తేలిక కాదు?

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



వైసిపి హయాంలో జరిగిన మద్యం కుంభకోణం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా ఉన్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ కేసులో 13 మందిని అరెస్టు చేశారు. వీరిలో రాజంపేట ఎంపీ, వైసిపి కీలక నాయకుడు మిథున్ రెడ్డి సహా ఐఏఎస్ అధికారి ధనంజయ రెడ్డి అదేవిధంగా గత ముఖ్యమంత్రి జగన్ దగ్గర పనిచేసిన ఓ ఎస్ డి లు పార్టీ నాయకులు కూడా ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వంటి వారిని కూడా ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు అరెస్ట్ చేశారు. ఇక ఇప్పుడు ఈ కేసును మరింత లోతుగా విచారించేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఈ పరిణామాలు ఎలా ఉన్నా.. ఈ కేసులో ప్రధానంగా జగన్ ను అరెస్ట్ చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఈ విషయం అందరికీ తెలిసిందే. దీనిపై ఇప్పటికే అనేక కథనాలు వార్తలు కూడా వచ్చాయి. అయితే ఇతర వ్యక్తులను లేదా ఇతర వైసీపీ నాయకులను అరెస్ట్ చేసినంత ఈజీగా జగన్‌ను అరెస్ట్ చేసే పరిస్థితి లేదు. దీనికి అనేక రాజకీయ కారణాలు.. ప్రజల్లో ఏర్పడే సింపతీ వంటి కారణాలు కూడా కనిపిస్తున్నాయి. ప్రజల్లో సింపతీ పై రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితులు జగన్ అరెస్ట్ చేస్తే ఎలాంటి సంపతి వస్తుంది.. ప్రజల్లో ఆయన పట్ల సానుభూతి ఉందా లేదా అనే విషయాలను అంచనా వేసి నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తుంది. కానీ.. రాజకీయంగా చూసుకున్నప్పుడు మాత్రం ఈ విషయంలో ప్రభుత్వానికి కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రధానంగా కేంద్రాల్లోని బిజెపి నాయకులు దీనికి సంసిద్ధత వ్యక్తం చేయడం లేదన్నది కూటమి ప్రభుత్వంలోని నాయకులు మధ్య జరుగుతున్న చర్చగా ఉంది. ఎందుకంటే బిజెపి రాజకీయాలు ఇప్పుడు వ్యూహాత్మకంగా ఉంటాయి. ఒకే పార్టీతో అది అంటకాగడమన్న సమస్య ఉండదు. ఎప్పుడు ఏ అవసరం ఎలా వచ్చినా వినియోగించుకునేందుకు ఏ పార్టీ నైనా వాడుకునేందుకు బిజెపి నాయకులు రెడీగా ఉంటారు. కేంద్రంలో తరచుగా అవసరాలు వస్తూనే ఉన్నాయి. ప్రస్తుతం ఉప రాష్ట్రపతి ఎన్నిక కూడా ఉంది. రాజ్యసభలో వైసిపి అవసరం బిజెపికి ఎక్కువగా కనిపిస్తుంది. వైసిపి పక్షాన బిజెపి నాయకులు ఖచ్చితంగా నలబడతారనేది జాతీయ మీడియాలో జరుగుతున్న చర్చ. పైగా ఇప్పటివరకు జరిగిన రాజకీయ పరిణామాలు గమనిస్తే కేంద్రం కోరినప్పుడు రాజ్యసభ సీట్ ఇచ్చారు. అనేక సందర్భాల్లో బిల్లులకు కూడా వైసీపీ తరఫున మద్దతునిచ్చారు. దీంతో వైసీపీకి వ్యతిరేకంగా కేంద్రంలోని బిజెపి నిర్ణయం తీసుకునే అవకాశం లేదు. జగన్ అరెస్టుకు రాజకీయంగా ఇదే ప్రతిబంధకం అవుతుంది అన్నది కూటమిలోనే జరుగుతున్న చర్చ. మొత్తంగా చూస్తే ఈ కేసును పరుగులు పెట్టించడం లేదా అరెస్టులు చేయటం వంటివి రాష్ట్ర ప్రభుత్వం దూకుడుగా ఉన్నప్పటికీ కీలకమైన జగన్ విషయానికి వచ్చేసరికి మాత్రం రాజకీయ ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు. మరి ఏం జరుగుతుందనేది చూడాలి.

# కడపలో పేకాట పాపారావులు?

**కడప జిల్లా, ఉదయం న్యూస్**

కడప కమిషనర్ బంగ్లాలోనే పేకాట ఆడుతున్న దృశ్యాలుఎవరి అండ చూసుకొని ఉద్యోగులు ఈ విధంగా ప్రవర్తన. కడప కమిషనర్ బంగ్లాలోనే జల్సాలు. ఉన్నత అధికారులు అండదండలు వల్లే అంటు ఆరోపణలు.
కమీషనర్ బంగ్లాలో పర్యవేక్షణ లోపం.
కమీషనర్ ఆఫీస్ లో చక్రం తిప్పుతున్న ఉద్యోగి ప్రేమ కార్తీక్.



## బాబు షూరిటీ - మోసం గ్యారంటీ" కార్యక్రమం ఘనంగా నిర్వహణ

**ఎమ్మిగనూరు పట్టణం, 5, 6వ వార్డులు**

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిది**



. ఎమ్మిగనూరు పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రతిష్టాత్మక "బాబు షూరిటీ – మోసం గ్యారంటీ" కార్యక్రమం ఎమ్మిగనూరులో ఉత్సాహంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, 6వ వార్డ్ కౌన్సిలర్ మరియు జిల్లా చేనేత అధ్యక్షులు ఎం.కె. శివప్రసాద్ గారి ఆధ్వర్యంలో 5, 6వ వార్డులలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారు హాజరై మాట్లాడారు. శివన్న నగర్, ఎన్టీఆర్ కాలనీల్లో మహిళలతో సమావేశమై, ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం సంక్షేమ పథకాలు అమలయ్యాయా అనే దానిపై వారు నేరుగా స్పందించారు.
మహిళలు గ్యాస్ సబ్సిడీ రాలేదని, తల్లికి వందనం అందలేదని, పించన్ల హామీలు నిలబెట్టుకోలేదని ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా బుట్టా రేణుక గారు మాట్లాడుతూ, "జగనన్న అధికారంలో ఉన్నప్పుడు సంక్షేమ పథకాలు ఇంటి గడప వద్దకు వచ్చేవి అని చేనేతలకు చేనేత నేతన్న నేస్తం,100 యూనిట్లకు ఉచిత, అనేక పథకాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో వచ్చేవని, ఈ కూటమి ప్రభుత్వంలో మీకు రావాల్సినవి ప్రభుత్వం ఇవ్వలేదంటే, ప్రతినిధులను నిలదీయండి,"అని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప,రాష్ట్ర చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి మాచాని వెంకటేష్, ఎమ్మిగనూరు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు నజీర్ అహ్మద్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బోయబజారి, నియోజవర్గ చేనేత అధ్యక్షులు మీసాల బండ శివ నీలకంఠ, నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షులు సోమేష్,పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు,బజారి రెడ్డి,పార్టీ నాయకులు పాల శ్రీనివాసరెడ్డి, పట్టణ యూత్ అధ్యక్షులు బోయ రాజు,పట్టణ మైనార్టీ అధ్యక్షులు ముల్ల రసూల్, పట్టణ మహిళా అధ్యక్షురాలు లతా రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డం అంజి,కార్యదర్శి గౌరవ మహబూబ్ బాషా,పట్టణ కార్యవర్గ సభ్యులు అల్తాఫ్,2 వ వార్డ్ కౌన్సిలర్ అంపమ్మ, వార్డు ఇన్చార్జులు సోమేష్,చంద్ర,ఫయాజ్,5,6 వ వార్డ్ పట్టణ అనుబంధ విభాగాల నాయకులు గిరి,ఎండి రసూల్,నారాయణ,బుట్టాఉమా,దత్తాత్రేయ,శ్రీరాములు,బాబురావ్, ఇబ్రహీం, రంగన్న శేఖర్ మల్లికార్జున మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రాలయం ఎం ఈ ఓ ను సస్పెండ్ చేయాలి

**స్లేట్ ప్రైవేట్ పాఠశాలపై బంధు ప్రీతి చూపిస్తున్న ఎంఈఓ**

**సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కు ఫిర్యాదు చేసిన విద్యార్థి సంఘం నాయకులు**

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



మంత్రాలయం మండలంలో ప్రవేట్ పాఠశాలలకు వత్తాసు పలుకుతున్న ఎంఈఓ మొయినుద్దీన్ ను సస్పెండ్ చేయాలని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ గారికి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు ఆర్ యు ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునాథ్ ఆర్పీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆఫ్రిది ఆర్ ఏ వి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ మాట్లాడుతూ మంత్రాలయంలో ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలలో కొన్ని స్లేట్ పాఠశాల గ్లోబల్ జీనియస్ పరిమళ పాఠశాల ఈ పాఠశాలలకు సరైన అనుమతులు లేకపోయినా సరైన అనుమతులు ఉన్నాయని పాఠశాలలను నడిపించడం జరుగుతుంది దీనిని బట్టి చూస్తే ఎంఈఓ పాఠశాల యాజమాన్యాల దగ్గర ముడుపులు పుచ్చుకుంటున్నట్లు తెలుస్తుంది జీనియస్ గ్లోబల్ పాఠశాలల్లో నవోదయ గురుకుల సైనిక కోచింగ్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక మొత్తంలో ఫీజు లు వసూలు చేయడం జరుగుతుంది ఈ కోచింగ్ సంబంధించి ఈ పాఠశాల యాజమాన్యం ప్రభుత్వ అనుమతులు లేకుండా విద్యార్థులకు హాస్టల్ వసతి కూడా కల్పించడం జరిగింది స్లేట్ పాఠశాలలో అయితే ఎక్స్ట్రా ఆక్టివిటీస్ పేరుతో అధిక వసూళు ఎలాంటి మౌలిక వసతులు లేకపోయినా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేయడం జరుగుతుంది ఇవే కాకుండా దీనికి అదనంగా బుక్స్ యూనిఫామ్ యాక్టివిటీస్ పరీక్షల ఫీజు పేరుతో వేలకు వేలు తల్లిదండ్రుల ముక్కు పిండి వసూలు చేయడం దారుణమని పాఠశాల రవాణాకు సంబంధించినటువంటి బస్సుల విషయంలో పరిమితికి మించి విద్యార్థులను బస్సులలో వేన్లలో ఒక గొర్రెల మందల ఎక్కించుకోవడం జరుగుతుంది దీనిని ప్రశ్నించాల్సినటువంటి ఎంఈఓ ప్రశ్నించకుండా వారు ఇచ్చే ముడుపులకు ఈయన లొంగిపోవడం జరుగుతుందని
వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇకనైనాపై విద్యాధికారులు దీనిని గమనించి విచారణ జరిపి ఎంఈఓ ను సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో మరిన్ని ఉద్యమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు

## పకడ్బందీగా పంట నమోదు కార్యక్రమం... ఏవో సురేష్ కుమార్

**తుగ్గలి:ఉదయం న్యూస్:**

రెవెన్యూ మరియు వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఖరీఫ్ కు సంబంధించి పంట నమోదు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తుగ్గలి మండల వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ యాదవ్ తెలియజేశారు. సోమవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలి లోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు తహసిల్దార్ రవి అధ్యక్షతన మండల పరిధిలోని గల గ్రామ రెవెన్యూ అధికారులతో వ్యవసాయ శాఖ అధికారులు పంట నమోదు పై ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో భాగంగా తహసిల్దార్ మరియు ఏవో లు మాట్లాడుతూ రెవెన్యూ మరియు వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో రైతుల సమక్షంలో పగడ్బందీగా ఖరీఫ్ కు సంబంధించి పంట నమోదు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని వారు అధికారులకు తెలియజేశారు. అదేవిధంగా అర్హులైన కౌలుదారులకు కౌలు కార్డులను మంజూరు చేయాలని వారు తెలియజేశారు. ఖరీఫ్ పంట నమోదు కార్యక్రమంలో రైతులు అధికారులకు సహకరించాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుగ్గలి మండల వీఆర్వోలు మరియు వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టల్లో పరిస్థితి దయనీయం

**రాయచోటి, జూలై 28:(ఉదయం ప్రతినిధి)**

అన్నమయ్య జిల్లాలో సంక్షేమ హాస్టల్లో పరిస్థితి దయనీయంగా ఉందని వైయస్సార్ విద్యార్థి విభాగం నాయకులు ఆరోపించారు. సోమవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టల్ బాటలో భాగంగా రాయచోటి పట్టణంలోని సుండుపల్లి రోడ్డులో ఉన్న బాలుర సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం, బీసీ సెల్, ఎస్సీ సెల్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడుజంగం రెడ్డి కిషోర్ దాస్ మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల సంక్షేమ హాస్టళ్ల పరిస్థితి పూర్తిగా క్షీణించిపోయింది. విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారులి అని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టళ్లలో కనీస వసతులు లేక పోవడం ఆందోళనకరం:విద్యార్థులకు పూర్తి భోజన మెనూ ఇవ్వడం లేదుదోమలు ఎక్కువగా ఉన్నాయి, కానీ దోమతెరలు ఇప్పటికీ అందలేదు. ట్రంక్ పెట్టెలు, బెడ్లు, బెడ్ షీట్లు లేవు. పిల్లలు అసౌకర్యంగా ఉంటుంది హాస్టల్‌కు ఇన్చార్జి వార్డెన్ , ఇంచార్జ్ సెక్యూరిటీ అందుబాటులో లేరు. పర్యవేక్షణ అంతగా లేదు. వంట మాస్టర్లు లేకపోవడంతో భోజన తయారీపై సమస్యలు ఏర్పడుతున్నాయి. విద్యార్థులకు ఇప్పటికీ. యూనిఫారాలు అందలేదువిద్యార్థుల భవిష్యత్తు పట్ల ప్రభుత్వం స్పందన చూపించాలి:జంగం రెడ్డి కిషోర్ దాస్ మాట్లాడుతూ ఒక సంవత్సరం కిందట అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇప్పటికీ హాస్టల్స్ పరిస్థితిపై దృష్టి పెట్టడం లేదు. సమస్యలు పెరిగిపోతున్నా చర్యలు తీసుకోవడం లేదు. కేవలం పత్రికల ప్రకటనలకే పరిమితమవుతోంది. విద్యార్థుల అవసరాల్ని పట్టించుకోని ఈ ప్రభుత్వ తీరు బాధాకరంలి అని అన్నారు. ప్రతిపక్షాలపై విమర్శలు చేస్తూ కాలం వృథా చేయడం కాకుండా, నేలమీద సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ముందుకు రావాలి" అని హితవు పలికారు. సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలి:హాస్టల్లో ఉన్న ఖాళీ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి. విద్యార్థులకు అవసరమైన వస్తువులు తక్షణమే అందజేయాలి. ప్రతి హాస్టల్‌ను పర్యవేక్షించడానికి సంబంధిత అధికారులను బాధ్యత వహించేలా చేయాలి. పిల్లల భవిష్యత్తుతో ఆడుకోవద్దు. సంక్షేమం మాటల్లో కాదు కార్యాచరణలో కనిపించాలిఅని విద్యార్థి విభాగం నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు నూర్ భాషా, శివకుమార్‌లి,బాబు గౌడ్ ఎస్సీ బీసీ సెల్ నాయకులు ఆంజనేయులు విద్యార్థి విభాగం టౌన్ అధ్యక్షులు మొఘల్ ఫైజాన్ బెగ్‌లి, జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఫైజాన్ సంఘ నాయకులు షేక్ ఒవైజ్ హుస్సేన్, షేక్ ఆదిల్ తదితరులు పాల్గొన్నారుహాస్టల్లోని పరిస్థితులను అడిగి తెలుసుకుంటున్న వైకాపా విద్యార్థి నాయకులు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి



**ఉదయం న్యూస్ వనపర్తి**

జోగులాంబ గద్వాల జిల్లా, ఉండవెల్లి మండలం, బోంకుర్ గ్రామంలో జరిగిన జోగులాంబ దేవాలయం మాజీ అధ్యక్షుడు బొంకుర్ శ్రీనివాస్ రెడ్డి కుమారుడి వివాహ రిసెప్షన్ , సత్య నారాయణ స్వామి వారి వ్రతంలో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియ జేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆత్మ లింగా రెడ్డి, బొంకుర్ మాజీ సర్పంచ్ లత భాస్కర్ రెడ్డి, భరత్ కుమార్ రెడ్డి, నాయకులు తదతరులు పాల్గొన్నారు.హాస్టల్లోని పరిస్థితులను అడిగి తెలుసుకుంటున్న వైకాపా విద్యార్థి నాయకులు

# నాగుల చవితి

**ఉదయం న్యూస్**



ఆశ్లేష , ఆరుద్ర , మూల , పూర్వాభాద్ర , పూర్వాషాడ అను ఈ ఐదు నక్షత్రములు సర్ప నక్షత్రములు.లి సర్పము అనగా కదిలేది , పాకేది. నాగములో లి'న , అగ' ఎప్పుడూ కదులుతూ ఉండేదని అర్థం. క్షణం కూడా ఆగకుండా అతివేగంగా వెళ్ళేదాన్ని 'నాగము' అంటారు. అన్నింటికంటే వేగంగా వెళ్ళేది 'కాలము' కావున నాగమునకు మరో అర్థం కాలం. అందుకే 'కాలనాగము' లేదా 'కాలనాగు' అని అంటారు.
జ్యోతిష్యశాస్త్రానుసారం కాలసర్ప దోషం ఉన్నవారికి జీవన క్రమంలో ఎన్నో అవరోధాలు ఏర్పడుతాయి. జీవితం నిరంతరం కొనసాగే ప్రక్రియ అనగా 'నాగం'. సర్పము హృదయ భాగంతో పాకుతూ ఉంటుంది. ఈ భాగాన్ని 'ఉరా' అంటారు. కావున సర్పానికి 'ఉరగము' అని కూడ పేరు. ఉదరమున ఉన్న మనస్సు చెప్పినట్టు నడిచే వాళ్ళమైన మనమూ కూడా 'ఉరగముల' మే. సర్పం తాను నిరంతరం సాగుతూ మన జీవనక్రమంలోని వివాహం , సంతానం వంటి జీవన ఘట్టాలను అవరోధపరస్తుంది కావున కార్తీక మాసంలో, శ్రావణ మాసంలో నాగులను ఆరాధిస్తారు. అగ్ని దేవతగా ఉండేది. కార్తీకమాసములోనే. మన జీవనానికి కావాల్సిన ఉత్సాహం , ఉత్తేజం వంటివి తేజస్సు వలన అనగా సూర్యుడు , అగ్ని వలన కలుగుతాయి. శ్రీహరికి శయ్య , శంకరునికి ఆభరణము కూడా సర్పమే. కావున నాగులను ఆరాధించడం వలన హరిహరులను సేవించిన ఫలం దక్కుతుంది. మాసమంతా ఇంట్లో నాగ ప్రతిమను ఆరాధిస్తూ , నాగస్తుతిని చేస్తే పరమాత్మ అనుగ్రహిస్తాడు. కార్తీకమాసం నెలరోజులు కాకపోయినా కనీసం కార్తీక శుద్ధ చవితినాడు నాగులను ఆరాధించాలి. చవితి అంటే నాల్గవది అనగా ధర్మార్థ కామ మోక్ష పురుషార్థాలలో నాల్గవది మోక్షం కావున ఆనాడు నాగులను ఆరాధిస్తే మోక్షము లభిస్తుంది. అంటే జీవితంలో వచ్చిన కష్టాల నుండి విముక్తులవుతాము. కావున నాగులను చవితినాడు దేవాలయాలలో , గృహములో లేదా పుట్టల వద్ద నాగ దేవతను ఆరాధించాలి. ప్రకృతి మానవుని మనుగడకు జీవనాధరమైనది కనుక దానిని దైవ స్వరూపంగా భావించి మన పూర్వీకులు చెట్టును , పుట్టను , రాయిని , రప్పను , కొండను , కోనను , నదిని , పర్వతాన్ని ఇలా సమస్త ప్రాణికోటిని దైవ స్వరూపంగా చూసుకొంటూ ! పూజిస్తూవస్తున్నారు. ఇదే మనభారతీయ సంస్కృతిలోని హిందువుల పండగల విశిష్టత. నిశితంగా పరిశీలిస్తే ... అందులో భాగంగానే "నాగుపాము" ను కూడా నాగరాజుగా , నాగదేవతగా పూజిస్తూ వస్తున్నారు. ఈ రోజున ఊరిలో ఉన్న గుళ్ళలో ఉన్న పుట్టలలో కానీ లేదా ఊరి బయట ఉన్న పాము పుట్టలో పాలు పోస్తారు. పుట్టలో పాలు పోయటమనేది భారతదేశంలో అనాదిగా వస్తున్న ఆచారం. సిటీ ప్రాంతంలో నాగుల చవితికి అంత సందడిగా కనిపించదు కానీ గ్రామీణ ప్రాంతాలలో మాత్రం ఎంతో సందడి సందడిగా కనిపిస్తుంది. దేవాలయాల్లో రాతి విగ్రహా జంట పాముల ప్రతిమలు , రెండు పాములు మెలికలు వేసుకొని రావి , వేప చెట్ల కింద దర్శనం ఇవ్వటం మనము ఎక్కువ గమనిస్తుంటాము. చవితి నాడు సర్పాలను పూజిస్తే సర్వరోగాలు , వైవాహిక , దాంపత్య దోషాలు , గర్భదోషాలు పోయి ఆరోగ్యవంతులవుతారని భక్తులు విశ్వాసంతో పుజిస్తారు. ఎందుకంటే కుజ దోషం , కాలసర్ప దోషానికి అధిదేవత సుబ్రహ్మణ్య స్వామి కాబట్టి నాగుపాము పుట్టకు పూజ చేస్తే కళత్ర దోషాలు తొలగుతాయని శాస్త్రాలు సూచిస్తున్నాయి. ఒక్కో ప్రాంతంలో ఒక్కోలా మన దేశంలో ఒక్కో చోట ఒక్కో విధంగా నాగులచవితిని జరుపుకుంటారు. కొన్ని ప్రాంతాల వారు దీపావళి అమావాస్య తరువాత వచ్చే కార్తీక శుద్ధ చతుర్థిని నాగుల చవితి పండుగ జరుపుకుంటారు. కొందరు శ్రావణ శుద్ధ చతుర్థినాడు జరుపుకుంటారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి



**ఉదయం న్యూస్ వనపర్తి**

జోగులాంబ గద్వాల జిల్లా, ఉండవెల్లి మండలం, బోంకుర్ గ్రామంలో జరిగిన జోగులాంబ దేవాలయం మాజీ అధ్యక్షుడు బొంకుర్ శ్రీనివాస్ రెడ్డి కుమారుడి వివాహ రిసెప్షన్ %ం% సత్య నారాయణ స్వామి వారి వ్రతంలో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియ జేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆత్మ లింగా రెడ్డి, బొంకుర్ మాజీ సర్పంచ్ లత భాస్కర్ రెడ్డి, భరత్ కుమార్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణకు సీఆర్ఐఎఫ్ నిధులను మంజూరు చేయండి:

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**

**న్యూఢిల్లీ, ఉదయం న్యూస్**



కరీంనగర్ జగిత్యాల విస్తరణ పనులను ప్రారంభించండి
కేంద్ర మంత్రి గడ్కరీని కోరిన బండి సంజయ్.
ప్రజల అభ్యంతరాలు, న్యాయపరమైన అడ్డంకులన్నీ అధిగమించామన్న గడ్కరీ.
కమిటీ నివేదిక వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తామని హామీ..
త్వరలోనే సీఆర్ఐఎఫ్ నిధుల విడుదలపై నిర్ణయం తీసుకుంటామని వెల్లడి

తెలంగాణలో పలు రోడ్ల విస్తరణ పనులకు సంబంధించి ప్రతిపాదనలు పెండింగ్ లో ఉన్నాయని, దీనిని దృష్టిలో పెట్టుకుని వెంటనే సెంట్రల్ రోడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ సీఆర్ఐఎఫ్, నిధులను విడుదల చేయాలని కోరుతూ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరారు. న్యూఢిల్లీలో నితిన్ గడ్కరీని కలిసిన బండి సంజయ్ ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. అందులో భాగంగా తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పెండింగ్ లో ఉన్న రోడ్ల ప్రతిపాదనలను కేంద్ర మంత్రికి అందజేశారు. మొత్తం రూ.113 కోట్లతో కూడిన సీఆర్ఐఎఫ్ ప్రతిపాదనలను గడ్కరీకి సమర్పించారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలంలోని బావుపేట,ఖాజీపూర్ రోడ్డులో భాగంగా మానేరు నదిపై హై లెవల్ బ్రిడ్జ్ నిర్మాణంతోపాటు గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి,పోతూర్ రోడ్డు విస్తరణ పనులు వీటిలో ఉన్నాయి. దీంతోపాటు చందుర్తి నుండి మోత్కురావుపేట వరకు కిమీ 5/0 నుండి 8/450 వరకు, వంతెనల నిర్మాణ పనుల ప్రతిపాదనలు ఉన్నాయి. అట్లాగే కిస్టంపల్లి వరకు రోడ్డుపై వంతెన నిర్మాణ పనులు, శంకరపట్నం మండలంలోని అర్కాండ్ల గ్రామం, నుండి కన్నాపూర్ గ్రామం,వరకు వరద కాలువపై హై లెవల్ బ్రిడ్జ్ నిర్మాణ ప్రతిపాదనలు సైతం వీటిలో ఉన్నాయి. దీంతోపాటు తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పెండింగ్ లో ఉన్న రోడ్ల ప్రతిపాదనలను కేంద్ర మంత్రికి అందజేశారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి గడ్కరీ త్వరలోనే తెలంగాణకు సీఆర్ఐఎఫ్ నిధులు విడుదలపై తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న కరీంనగర్,జగిత్యాల విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. గత ఎన్నికలకు ముందే కరీంనగర్ నుండి జగిత్యాల వరకు 4 లేన్ విస్తరణ కోసం కేంద్రం రూ.2151 కోట్ల 35 లక్షల నిధులతో ప్రతిపాదనలు రూపొందించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆయా ప్రతిపాదనలకు ఆమోదం పొందడంతోపాటు టెండర్ ప్రక్రియను కూడా ప్రారంభిస్తామని అధికారులు హామీ ఇచ్చి నెలలు దాటుతున్నా నేటికీ టెండర్ ప్రక్రియ ప్రారంభం కాని విషయాన్ని గడ్కరీ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే సంబంధిత శాఖ ఉన్నతాధికారులను పిలిపించిన గడ్కరీ అందుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుండి వచ్చిన అభ్యంతరాలు, న్యాయపరమైన అడ్డంకుల నేపథ్యంలోనే కరీంనగర్- జగిత్యాల రోడ్డు విస్తరణ పనులకు ఆటంకం ఏర్పడిందని తెలిపారు. ప్రస్తుతం ఆయా అడ్డంకులన్నీ అధిగమించి నివేదికను కమిటీకి పంపించామని తెలిపారు. ఆ కమిటీ నివేదిక ఇచ్చిన వెంటనే రోడ్డు పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియను పూర్తి చేసి అతి త్వరలోనే విస్తరణ పనులకు శ్రీకారం చుడతామని హామీ ఇచ్చారు.

## ఉచిత వైద్య శిబిరం

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



ఎస్బిఐ ఫౌండేషన్ పుష్పగిరి ఐ హాస్పిటల్ వారు స్థానిక జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్ నందు నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పర్యవేక్షిస్తున్న టిడిపి మండల ఉపాధ్యక్షుడు మరియు మైదు కూర్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ భర్త శీలం నరసింహ గౌడ్.
క్యాంప్ ఇంచార్జ్ అమర్నాథ్ రెడ్డితో మాట్లాడుతూ ఇక్కడికి విచ్చేసినటువంటి పేషంట్లకి అన్ని రకాల వసతులు కల్పించేలా తగు చర్యలు తీసుకోమని సూచించడం జరిగింది.

## ప్రజలు సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలి డాక్టర్ రాణా ప్రతాప్

**పత్తికొండ నూర్ :(ఉదయం న్యూస్)**




ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని చక్రాల గ్రామం నందు డాక్టర్ రాణా ప్రతాప్ గారి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సెక్రటరీ సహకారంతో గ్రామంలో నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో మరియు మురికి నీటి కాలువల యందు దోమల మందు పిచికారి చేయడము జరిగినది అనంతరము నీరు నిల్వ ఉన్న కుంటలలో ఆయిల్ బాల్స్ వేయించడం జరిగినది.అనంతరము డాక్టర్ గారు,మలేరియా సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుచు ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, దోమల వల్ల వచ్చే వ్యాధులు మలేరియా , డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహన కల్పించడం జరిగినది. నీరు నిల్వ ఉంచుకున్న డ్రమ్ములు, తొట్టెలు ,బిందెలు వారానికి ఒకసారి శుభ్రంగా కడిగి ఆరిన తర్వాత నీరు నింపుకొనవలెనని ఇంటి పరిసరాలలో ఉన్నటువంటి టైర్లు రోలు టెంకాయ చిప్పలు ,పాత కుండలు, ప్లాస్టిక్ వస్తువులు మీరు నిల్వ లేకుండా చూడవలనని దోమల కుట్టకుండా ప్రతి ఒక్కరు దోమతెరలు వాడాలని,సాయంత్రం పూట వేపాకు వేసుకొనవలెనని ,జ్వరం వచ్చిన వెంటనే రక్తపరీక్ష చేయించుకుని చికిత్స తీసుకోవలేనని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమము నందు పంచాయితీ కార్యదర్శి పవన్ కుమార్ , ఆరోగ్య కార్యకర్త సంగీత బాయ్, ఎమ్ ఎల్ హెచ్ పి రాజు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## మాలల సంక్షేమ అభివృద్ధి సంఘం జిల్లా కమిటీ నియామకం: పెన్నెం సుధాకర్ వర్గం.

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



శ్రామికుడి చెమట నుండి బాధితుడి ఆవేదన నుండి బలవంతుల బారినపడి బాధలకు గురైన వారి ఆక్రందనలో నుండి పుట్టినదే మాలల సంక్షేమ అభివృద్ధి సంఘం అని సంఘం నాయకుడు రాష్ట్ర అధ్యక్షుడు పెన్నెం సుధాకర్ పేర్కొన్నారు. ఈరోజు ఆర్లగడ్డ పట్టణంలోని నాలుగు రోడ్ల సర్కిల్ వద్ద ఉన్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద .రాష్ట్ర అధ్యక్షులు .రాష్ట్రట్రెజరీలు .రాష్ట్ర సెక్రటరీ .రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ .రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ. అందరూ కలసి జిల్లా మహిళలను మండల మహిళలను అధ్యక్షులను కొందరిని నూతనంగా కమిటీ ద్వారా ఎన్నుకోవడం జరిగినది. మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని సమస్యల పరిష్కారంలో మహిళలు కూడా తమ వంతు పాత్ర పోషిస్తూ అణిచివేతకు గురైన మహిళలకు అండగా నిలవాలని వారికి పెన్నెం సుధాకర్ సూచించారు. ఎంతోమంది బాధిత పీడిత వ్యక్తుల సమస్యల పరిష్కారంలో మా సంఘం సమర్థవంతమైన పాత్ర పోషిస్తూ సామాజిక పాత్రను వహిస్తున్నామని అందులో భాగంగానే ఈరోజు మా మాలల సంక్షేమ అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి మహిళల కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని పెన్నం సుధాకర్ తెలిపారు....



## పెను ప్రమాదం - ప్రాణాపాయం.

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**

కూలేందుకు సిద్ధంగా.ఉన్న మొండి గోడల పట్ల గ్రామ పంచాయతీ స్పందించాలి.శిరివెళ్ల :- నిత్యం రాకపోకలతో అధిక జన సంచారంతో రద్దీగా ఉండే ప్రాంతంలో పాత ఇంటి గోడలు పెను ప్రమాదంగా దర్శనం ఇస్తున్నాయి.ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్తితి నెలకొన్నది.జనాల మిద కూలితే ప్రాణాలు పోవడం ఖాయం అని భయాందోళన చెందుతున్నారు.శిరివెళ్ల మేజర్ గ్రామ పంచాయతీ అధికారులు ప్రమాదం సంభవించి ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడకముందే తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పేర్కొన్నారు..శిరివెళ్ళ మేజర్ గ్రామ పంచాయతీ లోని రుద్రవరం వెళ్లే టర్నింగ్ పాయింట్ వద్ద పురాతన మొండి గోడలు మృత్యు దేవతలా దర్శనం ఇస్తున్నాయని జనలా మీద మొండి గోడలు పడకముందే గ్రామ పంచాయతీ అధికారులు కూల్చాలని గ్రామస్తులు పేర్కొన్నారు.. నిర్మాణ కాలపరిమితి మించిపోయి కాలం చెల్లిన అనేఖ కట్టడాలను ప్రభుత్వం కూల్చి వేసి ప్రత్యాన్యాయంగా నూతన నిర్మాణాలు చేపడుతుంటే శిరివెళ్ళ మేజర్ పంచాయతీ గ్రామంలో మాత్రం ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి అధికారులను ఆదేశించారు.

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 120 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి వివిధ సమస్యలపై జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమ అగ్రవాల్ తో కలిసి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రానున్న మున్సిపల్ ఎన్నికల దృష్టి

**ఉదయం న్యూస్ వనపర్తి**



రానున్న మున్సిపల్ ఎన్నికల దృష్టిలో ఉంచుకొని28/7/2025సోమవారం రోజు వనపర్తి పట్టణంలోని26వ వార్డు 27వ వార్డు అవార్డు ఇన్చార్జీలు శ్రీనివాసులు సూగురుసూగురు సురేందర్ అవార్డు బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఉమ్మాల్ల రమేష్ ఆధ్వర్యంలో వార్డులు పర్యటన చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ఇంటింటికి తిరిగి తెలిపారు

ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్ టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్ టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి ఆవుల రమేష్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు బండారు కృష్ణ ఉంగ్లం నిర్మల్ పెండ్యం నాగన్న యాదవ్ స్టార్ రహీం మాజీ కోఆప్షన్ సభ్యులు గులాం ఖాదర్ ఖాన్ ఇమ్రాన్

మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు యుగంధర్ రెడ్డి డి, దానెలు మాదరావుపల్లి నీల స్వామినందిమల్ల రమేష్ జానంపేట శ్రీనివాసులు నందిమల్ల సుబ్బు సూర్యవంశం మునికుమార్ అనుపటి రాము సిరువాటి శంకర్ శివ గౌడ్ లక్ష్మణ్ గౌడ్, మహబూబ్ ఏకే పాషా అలీమ్ ఆరిఫ్ మానపాడు వెంకట్వడ్డే కృష్ణ,జిలాని, రామకృష్ణ నాయుడు పర్యటన చేశారు

## శ్రావణ మాస పూజలు అందుకుంటున్న భద్రకాళి సమేత వీరభద్రుడు

**వీరభద్రునికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్న భక్తులు.**

**తుగ్గలి:ఉదయం:**



మండల పరిధిలోని ఎద్దులదొడ్డి గ్రామంలో వెలిసిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్రునికి శ్రావణ మాస మొదటి సోమవారం రోజున భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు .శ్రావణమాసం మొదటి సోమవారం కావడంతో భక్తులు భద్రకాళి సమేత వీరభద్రునికి ప్రత్యేక ఆకు పూజలను నిర్వహించి నైవేద్యాలను సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. శ్రావణమాసం కావడంతో ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు విచ్చేసి భద్రకాళి సమేత వీరభద్రునికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులను తీర్చుకుంటారని అర్చకులు తెలియజేశారు.అదేవిధంగా నవ దంపతులు దేవాలయ ప్రాంగణంలో గల నాగప్పలకు పాలు పోసి వీరభద్రునికి ప్రత్యేక పూజలను నిర్వహిస్తారని అర్చకులు తెలియజేశారు.

## తుంగభద్ర నదిపై వరద కాలువ నిర్మించాలి

**కుంభలూరు , చీకల పర్వీ దగ్గర తుంగభద్ర నదిపై నిర్మిస్తున్న బ్రిడ్జిని తిరిగి ప్రారంభించాలి**

**కౌతాళం ఉదయం న్యూస్:**



వర్షాలు పుష్కలంగా రావడం వల్ల జూలై నెలలోనే తుంగభద్ర నది నిండి గేట్లు ఎత్తడం జరిగింది. సోమవారం తుంగభద్ర నదిని సందర్శించడం అయినది. డ్యామ్ నుంచి 90,000 క్యూసెక్కుల నీటిని నదికి వదిలరాని ఆ వరద నీరు వృధాగా సముద్రం పాలవుతున్నాయి. ఆ నీటిని మనము వరద కాలువ నిర్మించుకొని ,ఆ నీటిని మనం వినియోగించి ఉంటే మనం ప్రాంతం సశశ్యామలమవుతుందని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే మల్లయ్య, మండల కార్యదర్శి బి ఈరన్న అన్నారు.తుంగభద్ర నదిపై వరద కాలు నిర్మించి ఆ నీటిని మన ప్రాంతంలో రెండు ,మూడు చోట్ల చెరువు మాదిరిగా ఏర్పాటు చేసుకుని రెండు టీఎంసీలు వరకు నీటిని నిలువ చేసుకుంటే మన మండలం కరువు ,కాటకాల నుంచి గట్టక్కవచ్చుని ఆయన అన్నారు. గతంలో అధికారుల దృష్టికి ,నాయకుల దృష్టికి తీసుకుపోయిన చలనము లేదు . ప్రస్తుత కూటమీ ప్రభుత్వమైన రైతులను దృష్టిలో ఉంచుకొని వరద కాలవ కోసం కృషి చేయగలరని ఆయన అన్నారు.తుంగభద్ర నదిపై నిర్మిస్తున్న కుం బలూరు , చీకల పర్వి దగ్గర బ్రిడ్జిని అర్థాంతంగా నిలిపి వేసినారు. ఆ బ్రిడ్జిని తిరిగి వెంటనే ప్రారంభించాలని రెండు రాష్ట్రాలకు రవాణా సౌకర్యాలు పెరిగి ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే మల్లయ్య, మండల కార్యదర్శి బి ఈరన్న , నాయకులు వులిగయ్య ,వలి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి టిడిపిలోకి వెళ్తున్నా...

**ఆత్మీయ సమావేశంలో ఎంపీపీ వీరనారాయణ రెడ్డి స్పష్టం**

**బ్రహ్మంగారిమఠం ప్రతినిధి**

తెలుగుదేశం పార్టీ సిద్ధాంతా లు విధానాలు ముఖ్యంగా మైదుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ చేసే అభివృద్ధిని చూసి తెలుగుదేశం పార్టీలోకి వెళుతున్నానని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బ్రహ్మంగారిమఠం మండల పరిషత్ అధ్యక్షులు చిలేఖాంపల్లి వీరనారాయణరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం రెడ్ల అన్నదాన సత్రంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి పలువురు ఆత్మీయ బంధువులతో పాటు ఎంపీటీసీలు సర్పంచ్లు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీ సీలు ఇతర నాయకులు కార్యకర్తలు అభిమానం లో పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎంపీపీ వీరనారాయణరెడ్డి మాట్లాడుతూ నేను బుధవారం లేక గురువారం రోజులలో మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పార్టీలో చేరుతానని ఆ తర్వాత ఒకరోజు మండలంలో అందరి సమక్షంలో ఓ గొప్ప కార్యక్రమం ఏర్పాటు చేస్తామని ఆ లోపల మీరెవరైనా నాతో వచ్చేటట్లయితే ఆలోచించుకోమని ఆయన విజ్ఞప్తి చేశారు నేనెవరిని బలవంతం చేయను మిమ్మల్ని ఇబ్బంది పెట్టను నాతో వచ్చిన వాళ్లకు నేను సహకరిస్తాను అని స్పష్టం చేశారు. అలాగే తన తండ్రి శేషారెడ్డి తో కలుపుకొని రఘురాం రెడ్డి గారి కుటుంబానికి గత 60 ఏళ్లగా ఆయన వెంట నడిచారని వెన్నంటి ఉన్నానని ఆయనతో ఉన్నంతకాలం మనస్ఫూర్తిగా కష్టపడి ఆయన కోసం కానీ పార్టీ కోసం కానీ పనిచేశానని నేను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి మోసం గానీ, ద్రోహం గాని చేయలేదని స్పష్టం చేశారు.



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యేలు గానీ తాను కానీ ఎటువంటి పనులు చేయలేకపోయామని కనీసం రెవెన్యూ సమస్యలు కూడా చేపిద్దామనుకున్నా అధికారులు పలికిన దాఖలాలు లేవన్నారు. అందువల్ల నేను కూడా పనులు చేయలేకపోయానన్నారు. దానికి తోడు ఆ పార్టీ అధికారంలో ఉన్న ఐదేళ్లపాటు నాతోపాటు అనేకమంది మండలంలో వివిధ రకాలైన పనులు చేయడం జరిగిందని వాటికి కూడా బిల్లులు రాక చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా తను గాని తన కుటుంబం గానీ బిల్లులు రాకపోవడం వల్ల ఆర్థిక పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయన్నారు. ఈ బిల్లుల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దగ్గరికి ఎంపీ అవినాష్ రెడ్డి గారి దగ్గరికి ఎమ్మెల్యే రఘురామిరెడ్డి గారి దగ్గరికి లెక్కలేనిసార్లు తిరిగి తిరిగి వేసారి పోయామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు అయినా కూడా నేను పార్టీకి ద్రోహం చేయలేదని పార్టీ కోసం కష్టపడి పని చేశానని వైసిపి కోసం ఎంతో కష్టపడ్డానని ఆయన తెలిపారు నన్ను అభిమానించే నాయకులు కార్యకర్తలు ఆత్మీయ బంధువులు నాతో రండి నేను ఎవ్వరిని బలవంతంగా నాతోపాటు తెలుగుదేశం పార్టీలోకి రమ్మని మాత్రం చెప్పనని ఆయన తేల్చి చెప్పారు. నా పైన అభిమానం ఉన్న వారు నాతో వస్తారు నాతో వచ్చిన వారికి శాసనసభ్యులు ద్వారా నాకు చేతనైనంతవరకు మంచి జరిగేలా చూస్తానని ఆయన వెంట నడుస్తున్న నాయకులకు ఎంపీపీ వీరనారాయణరెడ్డి హామీ ఇచ్చారు. నాపైన అవాకులు చవాకులు పేల్చే కొందరికి ఒకటే హెచ్చరిక చేస్తున్న నా జోలికి రానంతవరకే నేను బాగుంటాను. నా జోలికి వచ్చి నాతో కలకాలం చూస్తే మీరు ఒక అడుగు వేస్తే నేను పది అడుగులు ముందుకు వేస్తా అని వైసిపి లో ఉండే సంబంధిత పేరు చెప్పని నాయకులకు హెచ్చరికలు జారీ చేశాడు. మీ దగ్గర వందల కోట్లు డబ్బులు ఉండొచ్చు కానీ నా దగ్గర డబ్బు లేకపోయినా భయపడే కోచనేలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు అభిమానించి నా వెంట నడిచేందుకు సంసిద్ధులైన మీ అందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రాజా నాయుడు సోమిరెడ్డి పల్లె ఎంపీటీసీ సభ్యుడు మనోహర్ ఆచారి తోట్లపల్లి ఎంపీటీసీ సభ్యులు రాయపరెడ్డి ఓబుల్ రెడ్డి గొడ్లవీడు సర్పంచ్ చిన్న కృష్ణారెడ్డి మలుగుడుపాడు సర్పంచు సుబ్బరామిరెడ్డి సోమిరెడ్డి పల్లె సర్పంచ్ సుదర్శన్ రెడ్డి మాది సింగల్ గుండా చైర్మన్ సి నాగేశ్వర్ రెడ్డి బోదవాడ శేషారెడ్డి చౌటుపల్లి సుబ్బారెడ్డి మాజీ ఎంపీటీసీ సభ్యులు నారాయణరెడ్డి ఓబుల్ రెడ్డి మాజీ సర్పంచులు ఇతర ఎంపీటీ సభ్యులు వివిధ విభాగాల నాయకులు కార్యకర్తలు, మండలంలోని అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మేకలు ఆత్మీయ సమావేశానికి తరలివచ్చారు.

## కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి.

**ఉదయం న్యూస్ :దేవనకొండ జూలై 28**



కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇస్తూ, బ్యాంకుల నందు షరతులు లేని రుణాలు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకెఎస్) మండల గౌరవ అధ్యక్షులు ఎర్రగోటి. కండప్ప, సిపిఐ మండల సహాయ కార్యదర్శి సి. బజారి లు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకెఎస్) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త పిలుపు లో భాగంగా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, బ్యాంకు రుణాలు ఇవ్వాలని కోరుతూ.. మండలంలోని దేవనకొండ, నల్లచెలిమల, వెలమకూరు, కరివేముల, కుంకనూరు,పి. కోటకొండ సచివాలయాల ముందు ఆందోళన నిర్వహించి ఆయా కార్యదర్శులకు వినతి పత్రాలు సమర్పించడం జరిగినది. అనంతరం వారు మాట్లాడుతూ...ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు గడచిన కూడా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, బ్యాంకు రుణాలు ఇవ్వటంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందని ఆరోపించారు.కౌలు రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం త్వరగా గ్రామ సభ లు ఏర్పాటు చేసి షరతులు లేకుండా గుర్తింపు కార్డులు, బ్యాంకు రుణాలు అందజేయాలని వారు తెలిపారు. అదేవిధంగా కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం, పీఎం కిసాన్ పథకం డబ్బులు జమ చేయాలని వారు తెలిపారు. ఇప్పటికే ఖరీఫ్ సీజన్ రెండు నెలల గడిచిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పీఎం కిసాన్ డబ్బులు, అన్నదాత సుఖీభవ డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయలేదని ఇప్పటికైనా రైతుల బ్యాంక్ ఖాతాలో జమ చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లచెలిమల శాఖ కార్యదర్శి సి.ఎర్రిస్వామి,కరివేముల శాఖ కార్యదర్శి సి.నరసింహులు, సీపీఐ మండల నాయకులు కృష్ణ, రవికుమార్, భూపేష్,రామంజి, నరేష్, శ్రీనివాసులు,మధు తదితర రైతులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్


# పవన్ కళ్యాణ్‌తో విభేదాలు... క్లారిటీ ఇచ్చిన దర్శకుడు క్రిష్





పవన్ కళ్యాణ్‌తో తనకు ఎలాంటి విభేదాలు లేవన్నారు దర్శకుడు క్రిష్ జాగర్లమూడి. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ. పవన్ కళ్యాణ్‌తో తనకెలాంటి విభేధాలు లేవన్నారు. భవిష్యత్తులో ఆయనతో మళ్లీ సినిమా చేసేందుకే సిద్ధంగా ఉన్నానని తెలిపారు. 'హరిహర వీరమల్లు' సందర్భంగా పవన్ కళ్యాణ్, ఏఎం రత్నానికి క్రిష్ జాగర్లమూడి శుభాకాంక్షలు చెబుతూ వాళ్లపై ప్రశంసలు కురిపించిన సంగతి తెలిసిందే. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ' హరిహర వీరమల్లు ' చిత్రం ఇటీవలే విడుదలైన ప్రేక్షకుల ఆదరాభిమానాలు సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఓ వర్గం పనిగట్టుకుని నెగిటివ్ టాక్ స్ప్రెడ్ చేస్తున్నా థియేటర్లలో బాగానే రన్ అవుతోంది. శని, ఆదివారాల్లో అడ్వాన్స్ బుకింగ్స్ బాగుండటంతో కలెక్షన్లు భారీగానే వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ చిత్రాన్ని ఏఎం రత్నం భారీ బడ్జెట్‌తో నిర్మించారు. ఈ ప్రాజెక్టుకి తొలుత క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించగా ఆయన తప్పుకోవడంతో జ్యోతికృష్ణ సారథ్యం వహించి సినిమా పూర్తి చేశారు. అయితే ఏఎం రత్నం, పవన్ కళ్యాణ్‌తో విభేదాలు రావడంతోనే ఆయన తప్పుకున్నట్లు అప్పట్లో వార్తలొచ్చాయి. అయితే సినిమా ప్రమోషన్లలో క్రిష్‌పై పవన్ కళ్యాణ్ ప్రశంసలు కురిపించడం, రిలీజ్ సందర్భంగా క్రిష్ యూనిట్‌కి విషెస్ చెప్పడంతో పాటు ఏఎం రత్నం, పవన్ లాంటి లెజెండ్స్ వల్లే ఈ చిత్రం పూర్తయి థియేటర్లలోకి వస్తోందని కొనియాడారు. దీంతో పవన్, క్రిష్ మధ్య విబేధాలు అన్న వార్త ఫేక్ అని తేలిపోయింది. అయితే 'ఘాటి' చిత్ర ప్రమోషన్లలో భాగంగా వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తోన్న క్రిష్ జాగర్లమూడికి పదేపదే అవే ప్రశ్నలు ఎదురవుతున్నాయి. దీంతో పవన్ కళ్యాణ్‌తో విబేధాల గురించి మరోసారి ఆయన క్లారిటీ ఇచ్చారు. 'పవన్ కళ్యాణ్‌తో నాకు విబేధాలున్నాయని వస్తున్న వార్తల్లో నిజం లేదు. నేను ఓపెన్‌గానే ఉన్నారు. అన్నీ అనుకూలిస్తే భవిష్యత్తులో ఆయనతో సినిమా చేసేందుకు కూడా నేను సిద్ధమే' అని అన్నారు క్రిష్. క్రిష్ తన దగ్గరికి వచ్చి 'హరిహర వీరమల్లు' సినిమా స్క్రిప్ట్ చెప్పినప్పుడు ఆ కథ లోతు చూసి ఆశ్చర్యపోయానని, చేద్దామని వెంటనే ఒకే చెప్పేశానని పవన్ కళ్యాణ్ చెప్పిన సంగతి తెలిసిందే. అయితే షూటింగ్ విషయంలో పవన్ కలగజేసుకోవడంతో ఆయన మనస్తాపం చెందిన ప్రాజెక్టు నుంచి తప్పుకున్నారని వార్తలొచ్చాయి. అయితే రిలీజ్ సందర్భంగా పవన్ క్రిష్ గురించి మాట్లాడటం, దానికి ఆయన పాజిటివ్‌గా మాట్లాడటం ఆసక్తి రేపింది. క్రిష్ ప్రస్తుతం అనుష్క శెట్టిత 'ఘాటి' అనే మూవీ తీస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే షూటింగ్ పూర్తికాగా పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. చాలాకాలం తర్వాత అనుష్క నటిస్తోన్న చిత్రం కావడంతో దీనిపై మంచి అంచనాలున్నాయి. ఇప్పటికే రెండుసార్లు రిలీజ్ వాయిదా పడటంపై అనుష్క ఫ్యాన్స్ అసహనంగా ఉన్నారు. ఈ మూవీ సెప్టెంబర్‌లో రావడం పక్కా అని తెలుస్తోంది. దీని తర్వాత ఆయన నందమూరి బాలకృష్ణతో ఓ చిత్రం చేయనున్నారని తెలుస్తోంది. ఇది 'ఆదిత్య 369' మూవీకి సీక్వెల్ అని ప్రచారం జరుగుతున్నా క్లారిటీ లేదు.

# స్పిరిట్ అప్డేట్ ఇచ్చిన సందీప్ రెడ్డి వంగా





రెబల్ స్టార్ ప్రభాస్, డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్లో తెరకెక్కనున్న 'స్పిరిట్' మూవీ షూటింగ్ ఎప్పుడు ప్రారంభమవుతుందా అని ఎదురుచూస్తున్న అభిమానులకు గుడ్ న్యూస్. ఈ సినిమా షూటింగ్ సెప్టెంబర్ చివరి నాటికి ప్రారంభమవుతుందని సందీప్ రెడ్డి వంగా స్వయంగా ప్రకటించారు. నాన్ స్టాప్ షెడ్యూల్ తో సినిమాను పూర్తి చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు ఆయన తెలిపారు. ప్రభాస్ ప్రస్తుతం ఇతర సినిమాలతో బిజీగా ఉండటంతో షూటింగ్ ఆలస్యమైంది.


రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్ లో 'స్పిరిట్' అనే భారీ సినిమా తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. చాన్నాళ్ల క్రితమే ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చింది. కానీ ఇంకా సెట్స్ మీదకు వెళ్లలేదు. ఎప్పుడెప్పుడు ఈ మూవీ పట్టాలెక్కుతుందా అని డార్లింగ్ ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. షూటింగ్ అప్డేట్ కోసం కళ్ళు కాయలు కాచేలా వేచి చూస్తున్నారు. ఇలాంటి టైంలో సందీప్ వంగా ఓ క్రేజీ న్యూస్ షేర్ చేసుకున్నారు.

'కింగ్డమ్' మూవీ ప్రమోషన్స్ లో భాగంగా విజయ్ దేవరకొండ, గౌతమ్ తిన్ననూరితో సందీప్ రెడ్డి ఓ పాడ్ కాస్ట్ ఇంటర్వ్యూ చేశారు. ఈ సందర్భంగా స్పిరిట్ గురించి అడగకపోతే అందరూ తనను బండ బూతులు తిడతారని, అసలు ఈ సినిమా ఏంటి? షూటింగ్ ఎప్పుడు? ఏమైనా లీక్ ఇవ్వమని విజయ్ అడుగుతారు. దీనికి సందీప్ స్పందిస్తూ ఆ సినిమాకి సంబంధించిన ప్రశ్నలు అడకగపోతేనే మంచిదని అన్నారు. లీజులేమీ లేవంటూనే షూటింగ్ ఎప్పుడు స్టార్ట్ చేస్తారనే విషయాన్ని వెల్లడించారు.

"స్పిరిట్ షూటింగ్ సెప్టెంబర్ ఎండ్ లో స్టార్ట్ అవుతుంది.. నాన్ స్టాప్ గా కొట్టాలనేదే ఐడియా" అని సందీప్ రెడ్డి తెలిపారు. ఈ ప్రకటనతో అభిమానులు ఖుషీ అవుతున్నారు. ఎట్టకేలకి సినిమా సెట్స్ మీదకు వెళ్తుందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సందీప్ వంగా చెప్పిన దాన్ని బట్టి చూస్తుంటే ప్రభాస్ బల్క్ డేట్స్ కోసమే ఇన్నాళ్లు వెయిట్ చేసినట్లు అర్థమవుతోంది. అప్పటికి రాజాసాబ్, హను రాఘవరెడ్డి సినిమాల్ని కంప్లీట్ చేసి, పూర్తిగా స్పిరిట్ కోసమే వర్క్ చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

నిజానికి 'యానిమల్' సినిమా విడుదలైన వెంటనే ప్రభాస్ మూవీ షూటింగ్ ప్రారంభం అవుతుందని అంతా భావించారు. దర్శక నిర్మాతలు సైతం లాస్ట్ ఇయర్ సెప్టెంబర్ లేదా అక్టోబర్ లో స్టార్ట్ చేస్తామని చెప్పారు. కానీ అనుకున్న విధంగా జరగలేదు. ఆ తర్వాత 2024 డిసెంబర్ లో షూట్ ఉంటుందని మేకర్స్ అన్నారు. పక్కా ఈ ఏడాది సమ్మర్ లో ఉంటుందని అనుకున్నారు. కానీ ప్రభాస్ ఇతర కమిట్మెంట్స్ తో బిజీగా ఉండటంతో.. అది అలా ముందుకు సాగుతూ సాగుతూ, ఇప్పుడు 2025 సెప్టెంబర్ వరకూ వచ్చి చేరింది. మరి ఈసారైనా చెప్పిన సమయానికి 'స్పిరిట్' షూటింగ్ షురూ చేస్తారో లేదో చూడాలి. 'స్పిరిట్' అనేది ఇంటెర్నేషనల్ లెవల్ లో తెరకెక్కనున్న కాప్ డ్రామా. ఇందులో ప్రభాస్ తన కెరీర్ లోనే తొలిసారిగా పోలీసాఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. ఆయనకు జోడీగా బాలీవుడ్ బ్యూటీ త్రిప్తి డిమ్రి నటించనుంది. టీ-సిరీస్ సమర్పణలో భద్రకాళి పిక్చర్స్ బ్యానర్స్ పై భూషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగా భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం సమకూర్చనున్నారు. తెలుగుతో సహా ఇంగ్లీష్, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ, చైనీస్, జపనీస్, కొరియన్ వంటి మొత్తం 9 భాషల్లో ఈ సినిమాని రూపొందించాలని ప్లాన్ చేస్తున్నారు.

# మహేష్ బాబుతో 'అతడు' పార్ట్-2..



మహేష్ బాబు, త్రివిక్రమ్ కాంబోలో వచ్చిన 'అతడు' సినిమా మళ్ళీ థియేటర్లలో సందడి చేయనుంది. సినిమా రీ రిలీజ్ సందర్భంగా మురళీ మోహన్ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. త్రివిక్రమ్ కథ చెప్పిన విధానం, సినిమాలో హీరో పాత్ర గురించి ఆయన మాట్లాడారు. ఒకవేళ సీక్వెల్ తీస్తే మహేష్, త్రివిక్రమ్ లతోనే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. మరి 'అతడు 2' వస్తుందా?

సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'అతడు'. 2005లో విడుదలైన ఈ సినిమా ఒక క్లాసిక్‌గా నిలిచిపోయింది. నటుడు మురళీ మోహన్ సమర్పణలో జయభేరి ఆర్ట్స్ బ్యానర్ లో ఈ సినిమా రూపొందింది. నిజానికి ఈ చిత్రం థియేటర్లలో పెద్దగా విజయం సాధించలేదు. కానీ బుల్లితెర మీదకు వచ్చిన తర్వాత కల్ట్ క్లాసిక్ స్టేటస్ అందుకుంది. టీవీల్లో అత్యధిక సార్లు టెలికాస్ట్ అయిన చిత్రంగా 'అతడు' రికార్డ్ క్రియేట్ చేసింది. అయితే ఈ సినిమాకి సీక్వెల్ తీయాలని మురళీ మోహన్ ఆలోచిస్తున్నారు.

'అతడు' సినిమాని మహేష్ బాబు బర్త్ డే స్పెషల్ గా ఫార్మాట్ లో రీ-రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఆగస్టు 9న ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక థియేటర్లలో విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మురళీ మోహన్ తాజాగా ప్రెస్ మీట్ నిర్వహించారు. సినిమాకి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ అప్పట్లో ఈ కథను 3 గంటల పాటు నేరేట్ చేశాడని, ప్రతీ షాట్ గురించి సవివరంగా చెబుతూ సినిమా చూస్తున్నామనే ఫీలింగ్ కలిగించాడని అన్నారు."అయితే ఆరోజుల్లో హీరో అంటే శ్రీరామచంద్రుడు అనేలా ఉండేవాడు. కానీ ఇందులో హీరో పాత్రని కాస్త నెగెటివ్ షేడ్స్ లో రాసుకున్నారు. బిగినింగ్ పార్ట్ లో హీరో క్యారక్టర్ కొంచం నెగెటివ్ గా ఉందని త్రివిక్రమ్ తో చెబితే.. ఇది ఇప్పటి రోజుల్లో ట్రెండ్ అని, యాంటీ క్యారక్టర్ ఉంటేనే జనాలు ఇష్టపడుతున్నారని సమాధానమిచ్చాడు. మా బ్రదర్ కిశోర్ కూడా ఆయన మాటతో ఏకీభవించడంతో ఎలాంటి మార్పులు చేయకుండా త్రివిక్రమ్ రాసుకున్నది రాసుకున్నట్లే తీయమని చెప్పాం" అని మురళీ మోహన్ తెలిపారు.

ఈ సందర్భంగా 'అతడు' సీక్వెల్ గురించి మురళీ మోహన్ మాట్లాడుతూ.. "పార్ట్-2 తీస్తే తప్పకుండా మహేష్ బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస్ లతోనే చేయాలి. మారిస్తే అసలు జనం ఒప్పుకోరు. మహేష్ డేట్స్ ఇచ్చి త్రివిక్రమ్ చేద్దాం అంటే కనుక, వంద శాతం జయభేరి బ్యానర్ లో నిర్మిస్తాం. 'అతడు 2' చేయడానికి చాలా అవకాశాలు ఉన్నాయి. అప్పట్లో సీక్వెల్స్, రెండు మూడు సినిమాలు, పార్ట్ 2, పార్ట్ 3లు లేవు కాబట్టి.. అప్పుడు ఒక్క సినిమాతో ఆగిపోయింది. కానీ ఇప్పుడు తీస్తే చాలా మంచి సబ్జెక్ట్ అవుతుంది. ఆ కాంబినేషన్ కి కూడా మంచి క్రేజ్ ఉంది. ఈతరం యంగ్ స్టర్స్ అందరూ రీ-రిలీజ్ చూసి పార్ట్-2 తీస్తే బాగుంటుందని అంటే కచ్చితంగా ఆ దిశగా ఆలోచన చేస్తాం" అని మురళీ మోహన్ అన్నారు. 'అతడు' సినిమాని రీ-రిలీజ్ చేయాలని రెండేళ్ల నుంచి ఎంతోమంది అడిగారని, ఆ రోజుల్లో ఈ చిత్రాన్ని బిగ్‌స్క్రీన్‌పై ఎక్కువమంది చూడలేదని, కానీ టీవీల్లో చూసి చాలా బాగుందన్నారని మురళీ మోహన్ చెప్పారు. అలాంటి వారందరూ ఇప్పుడు థియేటర్‌లలో చూసి ఎంజాయ్ చేస్తారని నమ్మకం ఉందన్నారు. ఫైనాన్సియల్ గా ఆశించిన స్థాయిలో వసూళ్లు రాబట్టలేకపోయినప్పటికీ, ఈ సినిమా వల్ల తమకుల ఒక్క రూపాయి కూడా లాస్ లేదని తెలిపారు. టీవీల్లో అత్యధికసార్లు టెలికాస్ట్ అయిన సినిమా 'అతడు' అని పేర్కొన్నారు. తెలుగులో హయ్యెస్ట్ థియేటర్లలో రీరిలీజ్ అవ్వబోతున్న సినిమా ఇదేనని నిర్మాత కిశోర్ అన్నారు.

# నన్ను కూడా చంపడానికి ట్రై చేస్తున్నారు...



'వీరభద్ర' సినిమాతో తెలుగు ప్రేక్షకుల పరిచయమైన బాలీవుడ్ నటి తనుశ్రీ దత్తా. పుష్కరకాలం క్రితమే సినిమాలకు దూరమైన ఈ భామ.. సోషల్ మీడియా ద్వారా ప్రేక్షకులకు టచ్ లో ఉంటున్నారు. అప్పుడప్పుడు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ వార్తల్లో నిలుస్తుంటారు. ఇటీవల తన ఇంట్లోనే తాను వేధింపులకు గురవుతున్నానంటూ ఆమె ఓ వీడియో పోస్ట్ చేయడం సంచలనంగా మారింది. అయితే ఇప్పుడు తాజాగా బాలీవుడ్ పై తనుశ్రీ చేసిన కామెంట్స్ సినీ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారాయి.

తనుశ్రీ దత్తా ఓ మీడియా ఛానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. గత కొన్నేళ్లుగా తాను ఆధ్యాత్మిక జీవనశైలికి అలవాటుపడ్డానని, అందుకే ఎక్కువగా మీడియా ముందుకు రావడం లేదని తెలిపారు. తనపై జరిగిన వేధింపుల గురించి చేసిన వీడియో వైరల్ అయినప్పటి నుంచి ఇంటర్వ్యూల కోసం ఎంతోమంది ఫోన్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "నా ఆరోగ్యం బాగా లేదు. అయినా సరే కొన్ని రోజుల నుంచి వరుసగా ఇంటర్వ్యూల్లో పాల్గొంటూనే ఉన్నాను. నేను అందరితో మాట్లాడతాను, కాకపోతే దానికి టైం పడుతుంది. దయచేసి నన్ను ప్రశాంతంగా ఉండనీయండి" అని ఆమె విజ్ఞప్తి చేశారు. మరో మీడియా సంస్థతో మాట్లాడుతూ "బాలీవుడ్ మాఫియా చాలా పెద్దది. బాంబేలో నా ప్రాణానికి ముప్పు ఉంది. హీరో సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ లాగానే నా ప్రాణం కూడా ప్రమాదంలో ఉంది. అతడిలానే నన్ను కూడా చంపడానికి ట్రై చేస్తున్నారు" అని తనుశ్రీ సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలోనూ పలు సందర్భాల్లో హిందీ చిత్ర పరిశ్రమపై ఆమె తీవ ఆరోపణలు చేశారు. బాలీవుడ్ సీనియర్ నటుడు నానా పటేకర్ తనను ఇబ్బంది పెట్టాడని చెప్పడం అప్పట్లో సంచలనమైంది. ఇప్పుడు తన ప్రాణానికి హాని ఉందని చెప్పాడం చర్చనీయాంశంగా మారింది.

# హైట్ పెద్ద సమస్యే కాదు..



హీరోయిన్ ఇవానా తన ఎత్తుపై జరుగుతోన్న ట్రోలింగ్‌పై మరోసారి స్పందించింది. ఎత్తు అనేది ఇండస్ట్రీలో సమస్యే కాదు. ఎంతోమంది పొట్టిగా ఉన్నా ఇండస్ట్రీలో రాణిస్తున్నారు. నేను ఎత్తు తక్కుగా ఉన్నా సినిమాలో హైట్‌గా చూపించొచ్చు. ఇప్పుడున్న టెక్నాలజీతో ఇదేం పెద్ద సమస్యే కాదు. హీరో ఆరు అడుగుల ఎత్తున్నా నేను మేనేజ్ చేయగలను. ప్రేక్షకులు మనం ఎంత బాగా నటిస్తున్నామని చూస్తారే తప్ప ఎత్తుగా ఉన్నామా.. పొట్టిగా ఉన్నామా అని చూడరు అని తెలిపింది ఇవానా.

టీనేజ్‌లోనే సినిమాల్లోకి వచ్చి 'లవ్‌టుడే'తో హీరోయిన్‌గా మారింది కేరళ బ్యూటీ ఇవానా అమె అసలు పేరు ఎలీనా షాజీగా కాగా.. సినిమాల కోసం ఇవానా అని పేరు మార్చుకుంది. . 'సింగిల్'తో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చి తొలి చిత్రంతోనే బ్లాక్‌బస్టర్ అందుకున్న ఇవానా ఇక్కడే పాగా వేయాలని గట్టిగానే ప్లాన్స్ వేస్తున్నట్లు తెలుస్తోంది. అందం, టాలెంట్ ఉన్నప్పటికీ ఎత్తు తక్కువగా ఉండటంతో ఆమెపై ట్రోలింగ్ జరుగుతోంది. అయితే ఇవానాకు ఇప్పుడే కాదు స్కూల్ డేస్ నుంచి ఎత్తు గురించి ఎన్నో అవమానాలు పడిందట. చిన్నప్పటి నుంచి ఎత్తు తక్కువగా ఉండటంతో స్కూల్‌లో ఫ్రెండ్స్ అందరూ పొట్టి అని పిలిచేశారని.. ఆ మాటలు చాలా బాధ పెట్టడంతో చదువుపై శ్రద్ధ పెట్టలేకపోయేదాన్నని ఇవానా తెలిపింది.

తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన ఎత్తు గురించి ఇవానా మరోసారి స్పందించింది. 'ఎత్తు అనేది సమస్యే కాదు. రష్మిక మందానా, నిత్యా మీనన్‌లు కూడా పెద్ద ఎత్తేం కాదు. కానీ వాళ్లని ప్రేక్షకులు ఆదరించలేదా?. రష్మిక నేషనల్ క్రష్ అయింది, నిత్యామీనన్ జాతీయ ఉత్తమ నటిగా అవార్డు అందుకుంది. ఎత్తుతో వాళ్లకి రాని ఇబ్బంది నాకెందుకు వస్తుంది. హీరో ఎంత ఎత్తున్నా మేనేజ్ చేయగల కెపాసిటీ నాకుంది. ఇక్కడ ఎత్తు సమస్య కాదు ఎలా నటించామన్నదే ముఖ్యం. యాక్టింగ్ బాగా చేస్తే తెరపై ఎత్తు గురించి ఎవరూ పట్టించుకోరు. ఎవరిని ఎలా చూపించాలన్నది డీవోపీ చేతిలో ఉంటుంది. ఇప్పుడున్న టెక్నాలజీతో నన్ను హైట్‌గా చూపించడం పెద్ద కష్టమేమీ కాదు. ఆరడుగుల ఎత్తున్న హీరోల పక్కనైనా నటించేందుకు నేను సిద్ధంగా ఉన్నా' అంటూ చెప్పుకొచ్చింది ఇవానా.

12 ఏళ్లకే మలయాళంలో 'మాస్టర్స్' చిత్రంతో బాలనటిగా ఎంట్రీ ఇచ్చిన ఇవానా.. ఇంటర్‌లో ఉండగా 'నాచియార్' అనే తమిళ మూవీలో నటించింది. జ్యోతిక పోలీస్ ఆఫీసర్‌గా నటించిన ఆ సినిమా తెలుగులో 'ఝూన్సీ' పేరుతో డబ్ అయింది. అందులో ఇవానా డీగ్లామర్‌గా కనిపిస్తుంది. 'లవ్‌టుడే'తో హీరోయిన్‌గా మారి బ్లాక్‌బస్టర్ అందుకుంది. ఆ తర్వాత 'డ్రాగన్'లో క్లైమాక్స్‌లో సడెన్ ఎంట్రీ ఇచ్చి ఆకట్టుకుంది. ఇక తెలుగులో శ్రీవిష్ణు సరసన 'సింగిల్' మూవీలో నటించి మెప్పించింది. మరో హీరోయిన్ కేతికా శర్మతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవాల్సి వచ్చినా ఇవానా క్యారెక్టర్‌కి ప్రేక్షకులు బాగానే కనెక్ట్ అయ్యారు. తాజాగా ఆ బ్యూటీ నక్కిన త్రినాథరావు డైరెక్షన్లో తెరకెక్కించే మూవీలో ఛాన్స్ కొట్టేసినట్లు వార్తలొస్తున్నాయి.

# అదిరిపోయిన ఫస్ట్ సింగిల్



'హనుమాన్' తర్వాత తేజా సజ్జా హీరోగా వస్తున్న పాన్ ఇండియా చిత్రం 'మిరాయ్'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తోన్న ఈ చిత్రంలో తేజ యోధుడిగా నటిస్తుండగా, మంచు మనోజ్ విలన్‌గా కనిపించనున్నాడు. సెప్టెంబర్ 5న ఈ సినిమా 2డీ, 3డీ ఫార్మాట్లలో 8 భాషల్లో విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది. ఇటీవల విడుదలైన ఫస్ట్ సింగిల్ 'వైబ్ ఉంది బేబీ' సోషల్‌మీడియాలో ట్రెండ్ అవుతోంది. ఇక హిందీలో ఈ మూవీ థియేట్రికల్ రైట్స్‌ను కరణ్ జోహార్ సొంతం చేసుకోవడం సినిమాకు ప్లస్ పాయింట్‌గా నిలిచింది.

బాలనటుడిగా ఎన్నో సినిమాల్లో నటించిన తేజా సజ్జా .. ఇప్పుడు హీరోగా మారి స్టార్ హీరలనే టెన్షన్ పెడుతున్నాడు. 'ఓ బేబీ' చిత్రంలో సపోర్టింగ్‌లో రోల్ చేసి తేజ.. ఆ తర్వాత జాంబీ రెడ్డి, ఇష్క్ నాట్ ఏ లవ్ స్టోరీ, అద్భుతం చిత్రాలతో యూత్ హీరోగా పేరు తెచ్చుకున్నాడు. ఇక ప్రశాంత్ వర్మ డైరెక్షన్లో వచ్చిన 'హనుమాన్' చిత్రం అతడికి బిగ్ బ్రేక్ ఇచ్చింది. ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చిన ఈ సినిమా పాన్ ఇండియా లెవల్‌లో ఏకంగా రూ.300 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించింది. దీంతో తేజా సజ్జా క్రేజ్ నేషనల్ లెవల్‌లో ఎక్కడికో వెళ్లిపోయింది. అదే టెంపోని కంటిన్యూ చేస్తూ ఈసారి ' మిరాయ్ 'గా వచ్చేందుకు సిద్ధమయ్యాడు.

పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తోన్న ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్నాడు. 'హనుమాన్'లో దైవ శక్తులు కలిగిన యువకుడిగా మెప్పించిన తేజ.. ఇందులో యోధుడిగా కనిపించనున్నాడు. ఇక మంచు మనోజ్ విలన్‌గా నటిస్తుండటం విశేషం. ఇటీవల విడుదల చేసిన టీజర్‌కి అద్భుతమైన రెస్పాన్స్ రావడంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. సెప్టెంబర్ 5న 2డీ, 3డీ ఫార్మాట్లలో మొత్తం 8 భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది. దీంతో మేకర్స్ అప్పుడే ప్రమోషన్లు మొదలుపెట్టేశారు. ఈ క్రమంలోనే తాజాగా ఫస్ట్ సింగిల్‌ని శనివారం రిలీజ్ చేశారు. 'వైబ్ ఉంది బేబీ' అంటూ సాగే సాంగ్‌కి కృష్ణకాంత్ లిరిక్స్ అందించగా, అర్మాన్ మాలిక్ గొంతు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యూత్‌ని టార్గెట్ చేస్తూ రూపొందించిన ఈ సాంగ్ సోషల్‌మీడియాని ఊపేస్తోంది.

'హనుమాన్' వంటి ట్రిపుల్ బ్లాక్‌బస్టర్ తర్వాత తేజ సజ్జా నుంచి వస్తోన్న చిత్రం కావడంతో 'మిరాయ్'పై భారీ అంచనాలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాలతో పాటు నార్త్ బెల్ట్‌లోనూ ఈ సినిమా థియేట్రికల్ రైట్స్ దక్కించుకునేందుకు పోటీ పడుతున్నారు. ఇక హిందీలో ఈ మూవీకి జాక్‌పాట్ తగిలినట్లు తెలుస్తోంది. ఈ సినిమా హిందీ రైట్స్ దక్కించుకునేందుకు బాలీవుడ్ బడా ప్రొడ్యూసర్ కరణ్ జోహార్ రంగంలోకి దిగారు. గతంలో బాహుబలి, దేవర లాంటి చిత్రాలతో హిందీ కోట్ల రూపాయల లాభాలు సంపాదించిన కరణ్.. తాజాగా 'మిరాయ్' మేకర్స్‌తో అదిరిపోయే డీల్ చేస్తుకున్నాడట. కరణ్ జోహార్ తన సినిమాల్ని ఏ రేంజులో ప్రమోట్ చేస్తాడో అందరికీ తెలిసిందే. బాలీవుడ్‌లో ఆయనకి భారీ క్రేజ్ ఉంది. తన సినిమాలకు ప్రమోషన్ల విషయంలో ఎవరూ ఊహించని స్ట్రాటజీ అమలు చేస్తుంటాడు. ఇవన్నీ చూసుకునే 'మిరాయ్' మేకర్స్ కరణ్ జోహార్ అడగ్గానే థియేట్రికల్ రైట్స్ అతడికి ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ రకంగా చూస్తే 'మిరాయ్' మూవీకి ఇది చాలా సానుకూల అంశమని అంటున్నారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,